# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

రెండవ పాఠము

## తండ్రియైన దేవుడు

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1
దేవుడు ........ 2
ఏకత్వము ........ 3
బహుదేవతారాధన ........ 3
ఏకదేవతారాధన ........ 6
క్రైస్తవ్యము ........ 9
నిరాడంబరత ........ 12
సర్వశక్తిగల తండ్రి ........ 14
పేరు ........ 14
మూర్తిమత్వము ........ 17
దైవ పితృత్వము ........ 20
సృష్టికర్త ........ 21
రాజు ........ 22
కుటుంబమునకు శిరస్సు ........ 24
శక్తి ........ 27
అపరిమితము ........ 27
అసమానుడు ........ 31
సృష్టికర్త ........ 32
సృష్టి కార్యము ........ 32
సృష్టి యొక్క మంచితనము ........ 35
సృష్టిపై తండ్రి అధికారము ........ 38
నిరపేక్షము ........ 39
మినహాయింపైనది ........ 40
సమగ్రమైనది ........ 41
ముగింపు ........ 42




వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఉపోద్ఘాతము

అనేక మతములకు సంబంధించినవారు "దేవుడు" అని పిలుచుకొనే ఒక రూపమును ఆరాధిస్తుంటారు. ఇదొక ఆసక్తికరమైన ప్రశ్నను లేవదీస్తుంది: వీరందరు కూడా, కేవలము పేరులు మాత్రమే మారినను, ఒకే రూపమును ఆరాధిస్తున్నారా? లేక, వారు మొత్తానికే భిన్నమైన దేవుళ్ళను ఆరాధిస్తున్నారా? అది సరే కాని, అనేక మతములు "దేవుడు" అనే ఒకే మాటను వాడుచున్నప్పటికిని, వారి ఆలోచనలలో లేక వారి ఉద్దేశాలలో అది భిన్నమైనదైయున్నదని బైబిలు వివరిస్తుంది. నిజమైన దేవుడు ఒక్కడే ఉన్నాడనియు, ఆయన క్రైస్తవుల చేత ఆరాధింపబడుతున్నాడనియు లేఖనము నొక్కివక్కాణిస్తుంది. అనగా, ఇతర మతములవారు ఆరాధించుచున్న దేవుళ్లు ప్రతిరూపముగా వ్యవహరించువారు, విగ్రహములు, అబద్ధ దేవుళ్లు అనేది దీని అర్థమైయున్నది. ఇందు వలననే బైబిలు దేవునిని తెలిసికొనవలెనని క్రైస్తవ్యము ఎల్లప్పుడు బలముగా వక్కాణిస్తుంది. ఆయన మాత్రమే నిజమైన దేవుడైయున్నాడు, ఆయన మాత్రమే సృష్టించుటకును, నాశనము చేయుటకును, మరియు రక్షించుటకును శక్తిగలవాడైయున్నాడు.

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చి మనము అధ్యయనము చేయుచున్న పాఠములలో ఇది రెండవది, మరియు మేము దీనికి "తండ్రియైన దేవుడు" అనే శీర్షికను పెట్టాము. ఈ పాఠములో, మనము దృష్టిని అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని మొదటి విశ్వాస విషయిక సూత్రముపై – తండ్రియైన దేవునియందు, త్రిత్వములోని మొదటి పురుషమూర్తిపై ఉంచబడుతున్న నమ్మకమును రూఢిపరచుచున్న సూత్రముపై కేంద్రీకరిస్తాము.

మనము మొదటి పాఠములో చూచినట్టుగా, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘము స్థాపింపబడిన తొలి శతాబ్దాలలో నానవిధమైన రూపాలలో వెలువడింది. కాని అది దాదాపుగా క్రీ.శ. 70 నాటికి ల్యాటిన్ భాషలో ప్రమాణీకరింపబడింది. ప్రజాదరణ పొందిన సంబంధిత ఆంగ్ల అనువాదం ఈ క్రింద విధంగా ఉన్నది:

> పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవుని నేను నమ్ముచున్నాను.
> ఆయన అద్వితీయ కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తును
> నమ్ముచున్నాను.
> ఈయన పరిశుద్ధాత్మ వలన
> కన్యయగు మరియ గర్భమున ధరింపబడి ఆమెకు పుట్టెను.
> పొంతు పిలాతు కాలమందు బాధపడి,
> సిలువవేయబడి, చనిపోయి, పాతిపెట్టబడి
> అదృశ్యలోకములోనికి దిగెను.
> మూడవ దినమున చనిపోయినవారిలో నుండి తిరిగిలేచి,
> పరలోకమునకెక్కి

సర్వశక్తిగల తండ్రియైన దేవుని కుడిచేతి వైపున కూర్చుండియున్నాడు,
సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.
పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.
పరిశుద్ధ సార్వత్రిక సంఘమును
పరిశుద్ధుల సహవాసమును
పాపక్షమాపణను
శరీర పునరుత్థానమును
నిత్యజీవమును నమ్ముచున్నాను. ఆమేన్.

ఈ పాఠములలో మేము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఐదు ముఖ్య విభాగములుగా విభజించామనే విషయాన్ని మీరు జ్ఞాపకానికి తెచ్చుకొనవచ్చు: మొదటి మూడు విభాగములు దేవుని ముగ్గురు పురుషమూర్తుల గూర్చి చర్చిస్తాయి: తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ. వీటి తదనంతరము సంఘమును గూర్చిన విభాగము వస్తుంది, ఆ తరువాత రక్షణకు సంబంధించిన విభాగము ఉంటుంది. ఈ పాఠములో, ఐదు విభాగములలోని మొదటి దానిపై మన దృష్టిని కేంద్రీకరిద్దాము, ఇందులో విశ్వాస విషయికమైనది ఒకే ఒక్క సూత్రమున్నది:

పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవునినేను నమ్ముచున్నాను.

ఈ విశ్వాస విషయిక సూత్రములో పేర్కొనబడిన అంశాలను మనము విభాగించడానికి అనేక మార్గాలున్నాయి. కాని ఈ పాఠంలో మనము క్రైస్తవ దేవశాస్త్రమునకు మూలాధారమైయుంటున్న మూడు ప్రధానాంశములపై మన దృష్టిని నిలుపుదాము: దేవుని గూర్చిన అభిప్రాయము, సర్వశక్తిగల తండ్రి యొక్క మూర్తిమత్వము, మరియు సకల సృష్టికి కర్తయైనవానిగా ఆయన పాత్ర.

ముఖ్యమైన ఈ మూడు ప్రధానాంశములను అనుసరిస్తూ, తండ్రియైన దేవుని గూర్చిన మన పాఠము మూడు భాగములుగా భాగింపబడుతుంది. మొదటిది, ఆయన ఉనికి మరియు స్వభావమును గూర్చి బైబిలు బోధిస్తున్న సర్వసాధారణమైయున్న విషయాలను చూస్తూ, మనము దేవుని గూర్చిన ప్రాథమిక అభిప్రాయమును చర్చిద్దాము. రెండవది, త్రిత్వములోని మొదటి పురుషమూర్తి యొక్క విలక్షణమైన లక్షణాలను గూర్చి తగు జాగ్రత్తను వహిస్తూ, సర్వశక్తిగల తండ్రి అనే పదజాలమును చూద్దాము. మూడవది, ఉనికి కలిగియున్న సమస్తమునకు సృష్టికర్తయైన వానిగా గల తండ్రి పాత్రను మనము అన్వేషిద్దాము. బైబిలు మనకు బోధిస్తున్న దేవుని గూర్చిన భావముతో మొదలుపెడదాము.

## దేవుడు

దేవునియందు మనకు గల నమ్మకము, ఇతరమైన ప్రతి విషయమును గూర్చిన నమ్మకమునకు వాస్తవముగా మూలాధారమైనదైయున్నది. కాబట్టి నీవు లోకమును గూర్చిన సమగ్ర దృష్టికోణం సందర్భంలో ఆలోచిస్తున్నట్లయితే, దేవుడు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కేంద్రమైయుంటున్నాడు మరియు మిగిలిన సమస్తము, అది ఆయనతో కలిగియున్న సంబంధమునుబట్టి, ఉన్నది ఉన్నట్టుగానే ఉంటుంది. మన సంస్కృతిలో సర్వసాధారణంగా స్వార్థపరత్వమై, 'అంతా నేనే/నాదే' అనే భావంగలదై, ఆ తరువాత దేవునితో సహా మిగిలినదానంతటికిని నాకును గల సంబంధమునకు సంబంధించినదైయుండు ఆలోచనా విధానము నుంచి మొత్తానికే భిన్నమైన ఆలోచనా ధోరణిలో, దేవునినే కేంద్రంగా చేసుకొని చేయబడు ఆలోచనలను ఇది ఉంచుతుంది. విషయాలను బైబిలు దృష్టి చూపు కోణంలో చూచుటకు ఇది బొత్తిగా విరుద్ధమైనదని నేను ధైర్యంతో చెప్పగలననుకుంటున్నాను. కాబట్టి, నేటి పరిచర్యలో, మనకది ఎంతో స్వాభావికమైనదైయున్న స్వార్థమును సవాలు చేయడం, స్వార్థపూరితమైన దృష్టికోణం స్థానంలోను మరియు లోకమును గూర్చిన సమగ్ర దృష్టిలోను దేవునినే కేంద్రంగా ఉంచడానికి ప్రయత్నించడం, చాలా ముఖ్యమైయున్నది.
>
> — డా. జే.ఐ. పెక్కర్

దేవుని గూర్చి లేఖనములలో నివేదించబడినట్టుగా మనము రెండు అంశాలను మనస్సులో ఉంచుకొని ఆయన విషయమైన ప్రాథమిక అభిప్రాయమును గూర్చి యోచించుదాము. ఒక ప్రక్క "దేవుని ఏకత్వము" అని దేవశాస్త్ర పండితులు తరచుగా పిలుచుదానిని, ఉనికి కలిగియున్న దేవుడు ఆయన ఒక్కడే అనే వాస్తవమును మనము అన్వేషిద్దాము. మరొక ప్రక్క, ఆయనలో ముగ్గురు పురుషమూర్తులున్నప్పటికీ, నిజముగా ఆయన ఒక్కడే దేవుడైయున్నాడని గమనిస్తూ, మనము దేవుని సరళతపై మన దృష్టిని కేంద్రీకరిద్దాము. రండి, దేవుని ఏకత్వముతో, బైబిలు దేవుడు ఒక్కడే, ఆయన మాత్రమే నిజమైన దేవుడైయున్నాడనే సిద్ధాంతముతో మొదలుపెడదాము.

## ఏకత్వము

మనము దేవుని ఏకత్వమును అన్వేషిస్తూ, సంఘము ఆరంభమైన తొలి శతాబ్దములలో లోకములో ప్రబలియుండిన బహుదేవతారాధన గూర్చి మొదట చర్చిద్దాము. రెండవదిగా, ఒకే దేవుని గూర్చిన నిశ్చయతగా మనము ఏకదైవారాధనను అన్వేషిద్దాము. మూడవదిగా, మనము క్రైస్తవ్యము మరియు దేవుని గూర్చిన సంబంధిత భావమును గూర్చి మాటలాడుకుందాము. మొదట బహుదేవతారాధనను గూర్చి మాట్లాడదాము.

### బహుదేవతారాధన

బహుదేవతారాధన అనేది దేవుళ్లు బహుమంది ఉన్నారనే నమ్మకమైయున్నది – ఈ విశాల విశ్వమును అదుపులో ఉంచుచున్న శక్తిమంతమైన, సహజాతీతమైన రూపములున్నాయనే నమ్మకం. ఇటువంటి దేవుళ్లలో కొందరు శాశ్వతమైనవారు, సృజింపబడనివారైయున్నారనియు, ఇతరులు ఏదో ఒక రూపంలో పుట్టినవారనియు లేక సృజింపబడినవారనియు అనుకొనబడుతుంది. బహుదేవతారాధన

పద్ధతులలో, దేవుళ్లు తరచుగా ఒకరి నుంచి మరొకరు ప్రత్యేకమైనవారైయుందురు, కాబట్టి మానవులందరు వ్యక్తిగతంగా విశిష్టమైనవారైయున్నట్టుగా, ఏదో ఒక అవగాహన చొప్పున వారు విశిష్టమైనవారైయుందురు. కాని బహుదేవతారాధనలో, ఏ ఒక్క దేవుడైనను తానొక్కడే ఈ విశ్వమంతటిపై గణనీయమైన ఆధీనమును వినియోగించు సహజాతీతమైన వ్యక్తియైయున్నాడని స్వాధికారంతో చెప్పలేడు.

ఇష్టదేవతారాధన అని పిలువబడుచున్నది, ఇతర దేవుళ్లున్నారనే విషయాన్ని కాదనకుండా ఒకే దేవుని పట్ల ప్రాథమిక ప్రతిష్ట వ్యక్తము చేయుట, ఒక ప్రాముఖ్యమైన బహుదేవాతారాధన అయ్యున్నది. ఉదాహరణకు, రోమా సామరాజ్యములో కొందరు ఇతర దేవుళ్లున్నారని అంగీకరిస్తూనే, జియుస్ అనే గ్రీకు దేవతలను దేవతలలో సర్వోచ్చమైన దేవతగా గౌరవించారు.

ఆది సంఘ ప్రపంచంలో, క్రైస్తవేతరులైన అనేకులు బహుదేవతారాధికులై యుండిరి. అనేకులు, గ్రీకులు మరియు రోమీయుల అబద్ధ దేవుళ్లలో నమ్మకముంచారు, ఇతరులు టర్కీ, బాల్కన్ రాష్ట్రాలలోని విగ్రహాలను ఆరాధించారు. విశ్వసంబంధమైన శక్తులలో నమ్మకముంచిన బహుదేవతారాధికులు సహితం ఉండిరి, మరియు సృష్టిలోని మౌలికాంశములను లేదా ఇతర కోణాలను ఆరాధించినవారు కూడా ఉండిరి. నాస్తికవాదము - దేవుడు లేడు అను నమ్మకము – అరుదుగా ఉండేది.

చట్ట ప్రకారం ప్రజలు తరచుగా బహుదేవతారాధికులై యుండవలసి వచ్చిందనేది, నానా విధములైన దేవుళ్లలో ఉంచబడిన నమ్మకము ఇంతగా సర్వసాధారణమైనదై యుండుటకు ఒక హేతువైయుండినది. ఉదాహరణకు, రోమా సామ్రాజ్యములో, ప్రజలు రోమీయుల దేవుళ్లను ఆరాధించాలని ప్రభుత్వం కట్టడి చేసింది. రోమా సామ్రాజ్యముపై దేవుళ్లు తమ కృపను చూపునట్లును, దేశాన్ని కాపాడునట్లును, ప్రభుత్వం ఇట్టి ఆరాధనను ప్రవేశపెట్టింది. కాని మానవుల పాపిష్టితనమే ప్రజలు నానావిధములైన దేవుళ్లలో నమ్మకముంచడానికి ఎక్కువ ప్రాథమికమైన కారణమైయున్నది.

> మానవులు నిజమైన దేవుని నుంచి అబద్ధ దేవుళ్ల వైపు తిరగడానికి బహుగా ఉన్ముఖులైయున్నారనే విషయాన్ని బైబిలు సూచిస్తుంది. ఇది ముఖ్యంగా పాపమును గూర్చిన బైబిలు సిద్ధాంతముతో సంబంధంగలదైయున్నది. గొప్ప సృష్టికర్తతో గల సంబంధాన్ని చూచినట్లయితే మనము సృజింపబడిన జీవులమైయున్నామనే వాస్తవముతో దీనికి అంత ఎక్కువ సంబంధం లేదు కాని, విశేషంగా మనకును దేవునికిని మధ్య గల సంబంధాన్ని బట్టి చూచినట్లయితే మనము పాపిష్టి ప్రజలమైయున్నాము. దేవుడు సృష్టిలో బయలుపరచిన దేవుని గూర్చిన సత్యమునకు సహితం వాస్తవముగా మనలను అంధులను చేయునట్లు పాపము దాని చర్యను చేపడుతుంది. కాబట్టి, మనకై మనము విడిచిపెట్టబడినప్పుడు దేవుని గూర్చి ఏ మాత్రమును నిజముకాని విషయాలను మనము వాస్తవానికి దేవునిగా లేదా దైవికమైన లక్షణాలుగా గుర్తిస్తాము. అనగా, మనము నిజమైన దేవునికి ప్రత్యామ్నాయంగా మన సొంత ఊహల ప్రకారమైన దేవుళ్లను సృష్టించుకుంటామని మరొక మాటలో చెప్పుకోవచ్చు.
>
> — డా. డేవిడ్ బౌర్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనములు బోధించునట్టుగా, దైవికమైన సృష్టికర్త హస్తము కలుగజేసుకొనకుండా ఈ విశాల విశ్వం ఉనికి లోనికి వచ్చుటకు సాధ్యమయ్యేది కాదనే విషయాన్ని సమస్త జనులు వారి హృదయాంతరాళములో ఎరుగుదురు. కాని మనలోని పాపమునుబట్టి, మానవులు నిజమైన దేవునిని సహజంగా అంగీకరించరు మరియు వీటన్నిటికి ఆయనే సృష్టికర్తయని అంగీకరించరు. దానికి బదులుగా, ఆయన కార్యములను మనము ఇతర మూలాధారములకు ఆరోపిస్తుంటాము. దీనిని గూర్చి రోమా 1:20-23లో పౌలు చెప్పుచున్న మాటలు ఆలకించండి:

> ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి. వారి అవివేకహృదయము అంధకారమయమాయెను; తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా మార్చిరి (రోమా 1:20-23).

పౌలు మాటల ప్రకారం, లేఖనముల దేవుని ఉనికి ప్రతి ఒక్కరికి విదితంగా తెలిసియున్నది – అది స్పష్టంగా కనబడుచున్నది మరియు గ్రహింపబడుచున్నది. దేవుడు తనను తాను సృష్టిలో వెల్లడించిన స్వయం ప్రకటితము ద్వారా మానవులు ఆయనను ఎరిగియుండిరని చెప్పడానికి కూడా పౌలు వెనుకంజ వేయలేదు. కాని ఆయనను మహిమపరచడానికి లేక ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి నిరాకరించునంతగా మనము పాపిష్టి ప్రజలమైయున్నాము. మరియు దానికి బదులుగా, ఆయన స్థానంలో మనము సొంతగా కల్పించుకొని ఆరాధించు అబద్ధ దేవుళ్లకు ఆయన మహిమను ఆరోపిస్తున్నాము.

> సమస్త స్త్రీ పురుషులు మరియు పిల్లలు దేవునిని వారి హృదయాంతరాళములో, వారి మనస్సుల్లో, మరియు వారి మనస్సాక్షులలో ఎరిగియున్నారని బైబిలు మనకు తెలియజెప్పుతుంది. కాని ఆదాము మరియు హవ్వ పాపము చేసిన నాటి నుంచి, మనము నిజమైన దేవునిని ఆరాధించుటకు బదులుగా విగ్రహములను లేదా దేవుని చేత సృజింపబడిన మరి దేనినైనను ఆరాధించడానికి మన హృదయాంతరాళములను త్రిప్పివేసుకున్నామని రోమా పత్రిక మొదటి అధ్యాయం మనకు తెలియజేస్తుంది. కాబట్టి మానవ హృదయం ఆచరణాత్మకంగా సకల విధములైన విగ్రహాలకు ఒక కర్మాగారము, ఒక వనరు, ఒక మూలమైయున్నది.
>
> — డా. శామ్యూల్ లింగ్

బహుదేవతారాధనను గూర్చిన ఇట్టి పటమును మన మనస్సుల్లో ఉంచుకొని, ఏకదేవతారాధనను, అనగా ఒకే దేవుడున్నాడనే నమ్మకమును అన్వేషించడానికి ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నాము.

## ఏకదేవతారాధన

సాంకేతికపరంగా చెప్పుకున్నట్లయితే, ఏకదేవతారాధన అనేది ఒకే ఒక్క దేవునిలో గల నమ్మకమును రూఢిపరచే ఏ మతమునైనా సూచింపవచ్చు. ఉదాహరణకు ఆధునిక ప్రపంచంలో యూదామతము, క్రైస్తవ్యము మరియు ఇస్లాం మతము – ఇవన్నీ ఏకదేవతారాధనకు సంబంధించిన మతములైయున్నవి ఎందుకనగా దైవికమైన వ్యక్తిగా ఒకే ఒక్కడున్నాడని అవన్నీ నొక్కివక్కాణిస్తున్నాయి.

లేఖనములలో అనేక వాక్యభాగాలు దేవుడొక్కడే ఉన్నాడని తేటతెల్లముగా తెలియజేయుట ద్వారా దేవుని ఏకత్వమును ధృవీకరిస్తున్నాయి. కొన్ని ఉదాహరణలను చూద్దాము. 1 రాజులు 8:60లో సొలొమోను ఇలా ప్రకటిస్తున్నాడు:

> **యెహోవాయే దేవుడు, ఆయన తప్ప మరి ఏ దేవుడును లేడు (1 రాజులు 8:60).**

కీర్తనలు 86:10లో, దావీదు ఇలా గానం చేస్తున్నాడు:

> **నీవే అద్వితీయ దేవుడవు (కీర్తనలు 86:10).**

2 రాజులు 19:19లో, హిజ్కియా ఇలా ప్రార్థిస్తున్నాడు:

> **యెహోవా మా దేవా; . . . నీవే నిజముగా అద్వితీయ దేవుడవు (2 రాజులు 19:19).**

రోమా 3:30లో, పౌలు ఇలా ఉద్ఘాటిస్తున్నాడు:

> **దేవుడు ఒకడే (రోమా 3:30).**

యాకోబు 2:19లో, యాకోబు ఇలా సెలవిస్తున్నాడు:

> **దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగు నమ్ముట మంచిదే (యాకోబు 2:19).**

దైవికమైన వ్యక్తి ఒకే ఒక్కడున్నాడు. ఈ విషయం పాత నిబంధన కాలములో నిజమైయుండినది. ఇదే విషయం క్రొత్త నిబంధన రోజుల్లో నిజమైయుండినది. ఇది ఆది శతాబ్దముల నాటి సంఘాలలో సత్యమైయుండినది. మరియు అది ఈ రోజులలో సహితం సత్యమైయున్నది.

ఏకదేవతారాధనలు చేయు మతములన్నియును ఒకే దేవుని ఆరాధించడం లేదని మనము ఇప్పుడు సూచించాల్సి ఉన్నది. మనమిదివరకే చెప్పుకున్నట్టు, యూదామతము, క్రైస్తవ్యం మరియు ఇస్లాం మతము, ప్రతి ఒక్కటి ఏక దేవుని ఆరాధిస్తాయి. దీనికి మించి, ఈ ఒక్క దేవుడు కనీసం

పేరులోనైనా, అబ్రాహాము దేవుడైయున్నాడని ఇవన్నీ గుర్తిస్తాయి. కాని "అబ్రాహాము దేవుడు" అనే పేరుతో ఇవి ముడిపెట్టు విశాల భావములు చాలా భిన్నమైనవైయున్నవి. ఆయన గుణశీలము, దైవికమైన ఆయన చర్యలు, మరియు ఆయన స్వభావము విషయములో ఇవి ఏకీభవించవు.

యూదా మతమును తీసుకుందాము. యూదా మతము దాని విశ్వాసమును పాత నిబంధనపై ఆధారం చేసుకుంటుంది, క్రైస్తవులు కూడా ఇదే పద్ధతి పాటిస్తారు. కాని యూదా మతము బైబిలు బయలుపరచుచున్న త్రియేక దేవుని ఒప్పుకొనదు. వాస్తవానికి, యూదుల దేవశాస్త్ర పండితులు త్రిత్వములోని ప్రతి ఒక్క పురుషమూర్తిని అంగీకరించరు. వారు యేసును ప్రభువుగాను, శరీరధారియైన దేవునిగాను అంగీకరించడానికి తృణీకరిస్తారు. పరిశుద్ధాత్మ ఒక దైవికమైన వ్యక్తి కాడంటారు. యేసును మరియు పరిశుద్ధాత్మను తృణీకరిస్తూ, వారు వారిని పంపిన తండ్రిని సహితం కాదంటారు. లూకా 10:16లో యేసు స్వయంగా చెప్పినట్టుగా:

> " . . . నన్ను నిరాకరించువాడు నన్ను పంపినవానిని నిరాకరించును" (లూకా 10:16).

యూదా మతము యేసును మరియు పరిశుద్ధాత్మను తృణీకరిస్తూ, తద్వారా తండ్రిని కూడా తృణీకరిస్తుంది.

దేవుడు పాత నిబంధనలో బయలుపరచబడినట్టుగా అది ఆయనను ఆరాధించుచున్నదని యూదా మతము నమ్ముతుంది. అది క్రైస్తవులు ప్రేమించు అదే పాత నిబంధనను సూచిస్తూ, "మేము ఆ దేవున్నే ఆరాధిస్తాము" అని చెబుతుంది. కాబట్టి, బాహ్యంగా, మనము కూడా అదే దేవుని ఆరాధిస్తున్నామని మనము చెప్పగల ఒక అవగాహన ఉన్నది. కాని యేసులో దేవుని సంపూర్ణమైన ప్రత్యక్షత కలదను విషయాన్ని వారు నిరాకరించుచున్నందు వలన వారి దేవుడు మనము ఆరాధించు దేవునికి భిన్నమైనవాడైయున్నాడను మరొక అవగాహన ఉన్నది.

ఇస్లాం మతమును మనము తీసుకున్నట్లయితే, దేవుని గూర్చి వారికి గల విశాల భావం బైబిలును వ్యతిరేకించుచున్నదని మరింత స్పష్టమవుతుంది.

> ఒక ముఖ్యమైన ప్రశ్న ఏమనగా, ఒక్క దేవుని గూర్చి ఇస్లాం మతము స్వాధికారముతో చెప్పుచున్న విశాల భావం ఏమైయున్నది? ఇస్లాం మతము దేవునియందే గల ఒక విధమైన ఐక్యతను ధృవపరచుచున్నదని నేను నమ్ముతున్నాను, కాని క్రైస్తవ్యము యేసు ప్రభువునకు ఇస్లాం మతము ఆపాదించిన భిన్నమైన విశేష లక్షణములను మరియు గుణములను ఆపాదిస్తుంది. మనకు విమోచన మరియు నరావతారము గూర్చిన సిద్ధాంతములున్నవి, మరియు ఇవి మన ప్రభువు యొక్క విశేష లక్షణములను ప్రజల జీవితాలలో స్పష్టమైన, మరియు మౌలికమైన విధానంలో, ప్రముఖంగా ప్రకటించు ప్రాముఖ్యమైన సిద్ధాంతములైయున్నవి. విమోచన మరియు నరావతారము, దేవుని ఏకత్వమును గూర్చిన ఇస్లాం మతస్థుల అవగాహనలో లేవు.

— డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

> దేవుని గూర్చిన ఇస్లాం మత భావము బైబిలును నిజముగా వ్యతిరేకించుచున్నది మరియు దేవుడు వేరుపరచబడజాలని ఏకాంకమైయున్నాడనే దాని ధృవీకరణము అది బైబిలును ఖండించుచున్న అత్యంత గమనార్హమైన విధానములలో ఒకటైయున్నది. ఇస్లాం మతంలో, సంబంధిత సాంకేతిక పదాన్ని నేను వివరించగలిగినట్లయితే, దేవుడు నిరపేక్షంగా ఒక్కడే మరియు ఆయన లోపల ఏ సంయుక్త స్వామిత్తమనేది లేదు. క్రైస్తవ దేవశాస్త్రములో ఏకదేవతారాధన పట్ల, దేవుడొక్కడే ఉన్నాడనే నమ్మకం పట్ల నిరపేక్షమైన స్వామిభక్తి ఉన్నది. “ఇశ్రాయేలూ, వినుము, నీ దేవుడైన యెహోవా అద్వితీయుడైన దేవుడైయున్నాడనేది” తొలి రోజుల్లోని చాలా కాలం క్రిందటి బైబిలు విశ్వాస ప్రమాణమైయున్నది. కాబట్టి ఏకదేవతారాధన గూర్చిన ఉద్ఘాటింపుతో కూడిన నిశ్చయత యూదు మరియు క్రైస్తవ సమ్మిళిత దేవశాస్త్ర సాంప్రదాయంలో దాని మూలాధారంలోనే ఒక భాగమైయుండినది. కాబట్టి క్రైస్తవులు ఏకదేవవాదులైయున్నారు. కాని మన ఇస్లాం సోదరులలో అనేకులు మనం ఎకదేవతావాదులము కామని అనుకుంటారు. మనము ముగ్గురు-దేవుళ్ళ ఆరాధికులమని వారి ఆలోచన. వాస్తవానికి నీవు తండ్రి, మరియు తల్లి, మరియు కుమారుని నమ్ముతున్నావని వారనుకుంటారు ఎందుకనగా ఈ సందర్భంలో దేవుని గూర్చిన క్రైస్తవ సిద్ధాంతమును అర్థం చేసుకొనడంలో ప్రవక్తయైన మహమ్మద్ పొరపాటుపడ్డాడు. కాని త్రిత్వము – ఒక్క దేవుడే నిత్యత్వమందు తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మయను ముగ్గురు పురుషమూర్తుల అస్తిత్వంగలవాడైయున్నాడు, వీరు సామాన్యంగా ఒకే దేవుని గూర్చిన వేర్వేరు వ్యక్తీకరణములు కారు, సరికదా మామూలుగా వీరు ఒకే దేవుని యొక్క ముగ్గురు వేర్వేరు అయిన రూపకాలంకారములై యున్నారనేది కూడా కాదు, కాని నిజమైన ఆ ఒక్క దేవునిలోని పురుషమూర్తుల మధ్య యథార్థమైన మరియు బలమైన భావార్థముతో కూడిన సహవాసం ఉన్నదనే క్రైస్తవ సిద్ధాంతమే – దేవుని గూర్చి ఇస్లాం మతమునకుగల భావము కంటె దేవుని గూర్చి సమగ్రంగా భిన్నమైన భావమైయున్నది.

— డా. జే. లిగోన్ డంకన్ III

కాబట్టి, యూదా మతము, క్రైస్తవ్యము మరియు ఇస్లాం మతములన్ని ఏకదైవవాద మతములైయున్నవి. ఇవి బహుదేవ వాదమునకు విలక్షణమైనవైయున్నవి ఎందుకనగా బహుమంది దేవుళ్లున్నారని ఒప్పుకొనవు. కాని అదే సమయంలో ఇవి ఒక దాని నుంచి మరొకటి సుస్పష్టంగా విలక్షణమైనవైయున్నవి ఎందుకనగా దేవుని గూర్చిన వాటి సిద్ధాంతములే భిన్నమైనవైయున్నవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

బహుదేవ వాదము మరియు ఏకదేవ వాదమును తెలుసుకున్నాము గనుక, క్రైస్తవ్యము చేత రూఢిపరచుకొనబడుచు, అపొస్తలుల విశ్వాస ప్రమాణములో బోధింపబడుచున్నట్టి దేవుని గూర్చిన విశాల భావమును వర్ణించడానికి ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నాము.

## క్రైస్తవ్యము

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో దేవుని గూర్చిన వాంగ్మూలం చాలా వరకు స్పష్టముగా ఉన్నది. అది ఏమంటుందంటే:

> పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవునినేను నమ్ముచున్నాను.

దేవుడు ఒక్కడే ఉన్నాడని ఈ విశ్వాస ప్రమాణము విదితంగా తెలియజెప్పడం లేదనే విషయాన్ని మీరు గమనిస్తారు. ఈ విశ్వాస ప్రమాణము యొక్క మూలము మనకు తెలియనట్లయితే, ఈ మాటలు యూదా మతమునకు చెందిన, లేదా ఇస్లాం మతమునకు చెందిన దేవుని యందలి విశ్వాసమును ప్రకటిస్తున్నాయన్నట్టుగా ఉండుట సాధ్యమే. లేక, అనేక మంది దేవుళ్ల మధ్య గల ఒక దేవుని రూఢిపరచుకుంటున్నామనే అర్థాన్ని సహితం ఇవ్వవచ్చు. కాబట్టి, ఈ ప్రమాణము క్రైస్తవేతర ఏకదేవ వాదము మరియు బహుదేవ వాదమునకు తారతమ్యంగా, క్రైస్తవులు విశ్వసిస్తున్న త్రియేక దేవుని గూర్చి తెలియజెప్పుచున్నదని ఎవరికైనాగాని ఎలా తెలుస్తుంది?

ఒక ప్రక్క దేవుని గూర్చి మామూలుగా తెలియజెప్పుతున్న ఇతర విషయాల ద్వారా ఈ ప్రమాణము క్రైస్తవేతరుల ఏకదేవ వాదమును ఒప్పుకొనడం లేదు. మనము ఇదివరకటి ఒక పాఠంలో నేర్చుకున్నట్టుగా, ఈ విశ్వాస ప్రమాణము త్రిత్వవాద సూత్రము చుట్టూ నిర్మింపబడియున్నది. తండ్రియైన దేవుడు, ఆయన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తు, మరియు పరిశుద్ధాత్మ దేవత్వములో అందరూ అద్వితీయము మరియు దైవికమైన సారమును పంచుకొనుచు, ముగ్గురు వేర్వేరు పురుషమూర్తులైయున్నారనే నమ్మకమును అది ప్రతిధ్వనిస్తుంది.

కాని విశ్వాస ప్రమాణము నమ్మకములకు ఒక సారాంశమై యుండుటకు ఉద్దేశింపబడినదనే విషయాన్ని జ్ఞాపకముంచుకుందాము, విశ్వాసమును గూర్చిన ఒక సమగ్రమైన ప్రకటనగా కాదు. సంఘము యొక్క ప్రార్థన ప్రకరణములో అది వాడబడినప్పుడు, దేవునిలోని ఈ ముగ్గురు పురుషమూర్తులను ఈ విధంగా పేర్కొనుట త్రిత్వమును గూర్చిన అంతర్భావమునిస్తుందని సంఘములోని ప్రతి ఒక్కరు ఎరిగియుండిరి.

మరొక ప్రక్క ఈ విశ్వాస ప్రమాణము, “దేవుడు” అనే జాతివాచక పదమును దేవుని పేరునకు ఏక వచన రూపములో ప్రయోగించుట ద్వారా, బహుదేవ వాదమును ఒప్పుకొనడం లేదు.

“దేవుడు” అనే పదము అనేక అర్థములనీయవచ్చు. అనేక మతములు వారి వారి దైవములను గూర్చి “దేవుళ్లు” అని ప్రస్తావిస్తుంటారు. దయ్యములు, విగ్రహములు మున్నగు విషయాలను, మరియు బహుశా మానవ నాయకులను సహితం సూచించడానికి బైబిలు కూడా “దేవుడు” అనే పదాన్ని ఉపయోగిస్తుంది. కాని "దైవములు" అని సంబోధింపబడుచున్న వీటికి వాస్తవమైన పేర్లు కూడా ఉండవచ్చు. ఉదాహరణకు, ప్రాచీన రోమా సామ్రాజ్యములోని మతముననుసరించి, అంగారకుడు యుద్ధములు చేయు దేవుడు, ఇంద్రగ్రహం సముద్రమును అదుపులో ఉంచు దేవుడు, మరియు బృహస్పతి దేవుళ్లకు నాయకుడైయుండెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అదే విధంగా, లేఖనముల దేవుడు వాస్తవమైన పేర్లతో పిలువబడ్డాడు. ఈ పేర్లలో అధిక శాతం వర్ణనాత్మకమైనవైయున్నవి, ఉదాహరణకు ఎల్ షద్దాయి, తరచుగా సర్వశక్తిమంతుడైన దేవుడు అని అనువదింపబడింది, మరియు సమస్త శక్తి ఆయనలో మాత్రమే ఉన్నదని అర్థమిచ్చుచున్నది; ఎల్ ఎల్యోన్, సాధారణంగా మహోన్నతుడైన దేవుడు అని అనువదింపబడింది, మరియు సమస్తము ఏలుచున్న దేవుడని అర్థమిచ్చుచున్నది; మరియు అదొనాయ్, సర్వసాధారణంగా ప్రభువు అని అనువదింపబడింది, మరియు యజమాని లేక పరిపాలకుడు అని అర్థమిచ్చుచున్నది.

కాని దేవుని సొంత పేరైయున్నదని మనము అనుకునే దానికి అత్యంత సమీపంగా నున్న పేరు, యాహ్వే అయ్యున్నది. పాత అనువాదములలో ఈ పేరు యెహోవా అని అగుపిస్తుంది. కాని ఆధునిక అనువాదములలో, అది సాధారణంగా ప్రభువు అని అనువదింపబడింది, అయితే దీని అర్థం అదొనాయ్ అనే పదమునకున్న అర్థం కంటె బొత్తిగా భిన్నమైనదైయున్నది.

మానవ చరిత్రలోని అత్యంత ఆదిమమైయున్న కాలములో దేవుడు యాహ్వే అనే పేరుతో తనను తానే ప్రత్యక్షపరచుకున్నాడు. ఉదాహరణకు, మానవులు ఈ నామమును దేవుని విషయంలో కనీసం ఆదాము కుమారుడైన షేతు దినములంతటి ఆదిమ దినములలో ప్రయోగించుకొనుచుండిరి, ఈ విషయాన్ని మనము ఆది 4:26లో చూడనగును. నోవహు ఆది. 9:26లో దేవునిని యాహ్వే అని ప్రస్తావించాడు. మరియు అబ్రాహాము ఆది. 12:8లో దేవునిని ఇదే యాహ్వే అనే నామముతో సంబోధించాడు.

యాహ్వే అనేది, దేవుడు నిర్గమ 3:13, 14లో మోషేకు వర్ణించినది కూడా ఇదే నామమైయున్నది. అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

> మోషే "చిత్తగించుము; నేను ఇశ్రాయేలీయుల యొద్దకు వెళ్లి వారిని చూచి, 'మీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని' వారితో చెప్పగా వారు, 'ఆయన పేరేమి?' అని అడిగిన యెడల వారితో నేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను. అందుకు దేవుడు, "నేను ఉన్నవాడను" అనువాడనైయున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన'ఉండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను" (నిర్గమ. 3:13-14).

యాహ్వే అనే పేరు, 'ehyeh అనే హెబ్రీ పదముతో సంబంధంగలదైయున్నది, అది ఇచ్చట నేను ఉన్నవాడను అని అనువదింపబడింది. ఈ నామము దేవుడు తన ప్రజలకు తననుతాను ప్రత్యక్షపరచుకున్న అత్యంత సన్నిహితమైన నామమైయున్నది, మరియు ఇతరమైన ఏ నామము కంటెను ఎక్కువగా, ఆయనను సమస్త అబద్ధ దేవుళ్ల నుంచి ప్రత్యేకంగా ప్రదర్శించు ఒక నామమైయున్నది.

వాస్తవానికి, లేఖనాలలో ప్రభువు పిలువబడుచున్న నామములన్నిటిలోకెల్లా, "దేవుడు" అనే నామం అత్యంత జాతివ్యాప్తమైనదైయున్నది. నేడు మన మధ్యనున్న ఆధునిక పాత నిబంధనలలో, దేవుడు అనే మాట సర్వసాధారణంగా ఎల్ లేక ఎలోహీమ్ అనే హెబ్రీ పదమునకు అనువాదమైయుంటున్నది. మరియు క్రొత్త నిబంధనలో, ఇది గ్రీకు పదమైన థియోస్ ను అనువదిస్తుంది. కాని బైబిలు కాలములో, ఇతర మతములు వారి సొంత దేవుళ్లను సూచించడానికి ఇదే మాటను

ఉపయోగించాయి. కాబట్టి, అపొస్తలుల విశ్వాస ప్రమాణము దేవుని విషయంలో ఇంత కంటె ఎక్కువ ప్రత్యేకమైనదైయున్న యాహ్వే వంటి నామమునకు బదులుగా, జాతివ్యాప్తమైనదైయున్న ఈ నామమునే ఎందుకు ఎంపికచేసుకున్నట్టు? ఎందుకనగా, ప్రభువును గుర్తించడానికి "దేవుడు" అనే సామాన్య పదమును ప్రయోగించుట ద్వారా, "దేవుడు" అని పిలువబడుటకు క్రైస్తవ మార్గము యొక్క దేవుడు ఒక్కడు మాత్రమే యోగ్యుడని అపొస్తలుల విశ్వాస ప్రమాణము సూచిస్తుంది. 1 రాజులు 8:60లో మనము చదవుచున్నట్లు:

> **. . . యెహోవాయే (హెబ్రీ భాషలో యాహ్వే) దేవుడు . . . ఆయన తప్ప ఏ దేవుడును లేడు (1 రాజులు 8:60).**

అవును, వారు వాస్తవమైన దేవుళ్లను ఆరాధిస్తున్నారని ఇతర మతములు నమ్ముచున్నవి. కాని వాస్తవానికి, వారు క్రైస్తవుల దేవుడు తన ఏలుబడిని సాగిస్తున్న ఊహాజనితముగా ఉనికిగలవారిని, లేదా భూతములను సహితం అని చెప్పుకొనవచ్చు – తక్కువైన, సృజింపబడిన ఆత్మలను ఆరాధిస్తున్నారు. ఈ విషయాన్ని పౌలు 1 కొరింథీ. 10:20లో స్పష్టం చేసాడు, ఆయన ఇలా వ్రాస్తున్నాడు:

> **అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు, దయ్యములకే అర్పించుచున్నారు (1 కొరింథీ. 10:20).**

వారు తమ అర్పణలను దయ్యములకు అర్పిస్తున్నారని అన్యమతారాధికులు నమ్మలేదు; వారు నానా విధములైన దేవుళ్లకు అర్పిస్తున్నారని వారు నమ్మారు. వారు పొరపాటుపడ్డారు.

ప్రపంచంలో ఈనాడు క్రైస్తవ మార్గము మాత్రమే గాక ఇతరమైన అనేక మతములు వెలయుచున్నవి. హిందు మతము, షింటో, అన్యమతారధన, విక్క, ఇస్లాం, యూదామతము, గిరిజనుల మతములు, మున్నగునవి ఇంకెన్నో ఉన్నాయి. కాని వారి దేవుళ్లు అబద్ధం. కొందరైతే దయ్యములను ఆరాధిస్తారు. మరికొందరైతే సృష్టిని ఆరాధిస్తారు. ఇంకొందరు వారి ఊహల ప్రకారమైన కల్పిత కథలకు సంబంధించిన దేవుళ్లను ఆరాధిస్తారు. కాని క్రైస్తవుల దేవుడు మాత్రమే నిజముగా దైవికమైనవాడైయున్నాడని బైబిలు ఉద్ఘాటిస్తుంది; క్రైస్తవుల దేవుడే లోకమునకు తీర్పు తీర్చును; మరియు మనలను రక్షించడానికి క్రైస్తవుల దేవునికి మాత్రమే శక్తి కలదు.

నూతనంగా క్రీస్తును అంగీకరించినవారు ఇదివరకు ఆరాధించుచుండిన అబద్ధ దేవుళ్లను వదిలిపెట్టవలెననియు, అసమానుడైన సత్య దేవునిగా లేఖనముల దేవుని అంగీకరించవలెననియు, అపొస్తలుల విశ్వాస ప్రమాణము దాని విశ్వాస విషయిక తొలి సూత్రములో వారికి పిలుపునిచ్చుచున్నది. నిరపేక్షంగా లేఖనములలో ఆవశ్యకమైయున్న బోధను ఈ పిలుపు ప్రతిధ్వనిస్తుంది. పాత మరియు క్రొత్త నిబంధనల దేవుడు మాత్రమే నిజమైన దేవుడైయున్నాడనే సత్యమును, నైతికంగానైతేనేమి, న్యాయబద్ధంగానైతేనేమి ప్రతి యుగంలోను, ప్రతి ఒక్కరు అంగీకరించవలెనని బైబిలు వారిని బద్ధులనుగా చేయుచున్నది. అవును, వారు ఆయనను మాత్రమే ఆరాధించాలని కూడా స్వాధికారంతో కోరుచున్నది.

దేవుని ఏకత్వమును మనము తెలుసుకున్నాము, గనుక మనము మన దృష్టిని ఇప్పుడు ఆయన నిరాడంబరతపై, ఆయన స్వభావము యొక్క ఐక్యత లేక సారముపై కేంద్రీకరించడానికి సిద్ధంగా ఉన్నాము.

## నిరాడంబరత

మనము ఇంతకు ముందు పాఠంలో త్రిత్వ సిద్ధాంతమును నిర్వచించినప్పుడు దానిని ఈ క్రింది విధంగా ప్రకటించామని మీరు జ్ఞాపకంచేసికొనవచ్చు: దేవుడు ముగ్గురు పురుషమూర్తులైయున్నారు, కాని సారములో ఒక్కడే. "పురుషమూర్తి" అనే పదము విలక్షణమైన, స్వయంజాగృతిగల మూర్తిమత్వమనియు, "సారము" అనే పదము దేవుని మూలాధారమైన స్వభావమును, లేక ఆయన కలిగియున్న సారమును సూచించుచున్నదని కూడా ప్రకటించాము. అది సరే, అయితే మనము దేవుని సరళతను గూర్చి చెప్పుకొనునప్పుడు, ఆయన సారము – ఆయన ప్రాథమిక స్వభావము, ఆయన అంతస్తత్వమైయున్న అభౌతిక పదార్థము మన మనస్సుల్లో ఉన్నది.

దైవశాస్త్ర విద్వాంసులు "సరళము" మరియు "సరళత" అనే పదములను ఒక విధమైన సాంకేతిక దృష్టితో ప్రయోగిస్తుంటారు. దేవుడు సరళమైనవాడని మనము చెప్పునప్పుడు, ఆయనను అర్థం చేసుకొనడం ఎంతో సులభం అనే అవగాహనతో చెప్పడం లేదు. దానికి బదులుగా, ఆయన సారము వేర్వేరు పదార్థములతో కూడిన మిశ్రమము కాదు; కాని ఐక్యమైయున్న ఒకే ఒక్క అ భౌతికమైన సమగ్ర పదార్థమైయున్నాడు.

నిర్మలమైన నీటిని బురదతో పోల్చడం ద్వారా ఈ అభిప్రాయమును మనము సోదాహరణంగా చిత్రీకరించవచ్చు. ఒక ప్రక్క నీరును ఒక సామాన్య పదార్థంగా ఎంచవచ్చు. అది పూర్తిగా నీటిని మాత్రమే కలిగియున్నది, ఇతరమైనదేదియు లేదు. కాని మన యొద్దనున్న నిర్మలమైన నీటికి మట్టిని కలిపినట్లయితే, ఈ నీరు బురదగా మారిపోతుంది. బురద అనేది సంకీర్ణమైన పదార్థమైయున్నది ఎందుకనగా అది రెండు విభిన్న పదార్థములుగలదైయున్నది: నీరు మరియు మట్టి. దేవుని సారము పూర్తిగా నిర్మలమైయున్న నీటివంటిదైయున్నది: అందులో ఒకే ఒక్క పదార్థమున్నది.

కాని, ఇది ఎందుకింత ముఖ్యమైయున్నది? దేవుడు సరళమైనవాడనియు, వేర్వేరు పదార్థములుగలవాడు కాదనియు క్రైస్తవ్యము ఎందుకు నొక్కి వక్కాణిస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి, మనము త్రిత్వ సిద్ధాంతమును మరొక పర్యాయం చూద్దాము. త్రిత్వ సిద్ధాంతము ఇలా ప్రకటిస్తుంది: దేవుడు ముగ్గురు పురుషమూర్తులైయున్నారు, కాని సారములో ఒక్కడే.

> **మూర్తిమత్వము మరియు సారమునకు మధ్య గల విశిష్టత త్రిత్వ సిద్ధాంతమునకు ప్రధానాంశమైయున్నది. సారమునకు సంబంధించినంత వరకు దేవుడు ఒక్కడైయున్నాడు మరియు పురుషమూర్తికి సంబంధించినంత వరకు ఆయన ముగ్గురైయున్నాడు. వాస్తవానికి దేవుని విషయంలో, "ఏమి" అనే వాడు ఒక్కడే, మరియు "ఎవరు" అనే వారు ముగ్గురని మనము చెప్పవచ్చు.**
>
> — డా. కీత్ జాన్సన్

దేవుడు ముగ్గురు పురుషమూర్తిమత్వములైయున్నారని – తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ – బైబిలు ఎంత బలముగా చెప్పుచున్నదో, దేవుడు ఒక్కడే ఉన్నాడని కూడా బైబిలు అంతే బలముతో చెప్పుచున్నది. ఆది సంఘము ఆరంభమైన తొలి రోజుల్లోనే, దేవుడు ఒక్కడే అయ్యున్నందునుబట్టి ఆయన సారము లేక అభౌతికమైన పదార్థము గూర్చి చెప్పుకొనడం

ప్రయోజనకరమైన మార్గమైయున్నదని దేవశాస్త్ర విద్వాంసులు నిర్ధారించారు. కాబట్టి, దేవుడు సరళమైన, ఐక్యమైయున్న సారము కలిగియున్నాడని వారు చెప్పినప్పుడు, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ త్రిత్వములో ఏదో ఒక విధంగా ఒక్కటిగా కలిసిపోయిన ముగ్గురు వేర్వేరు దేవుళ్లైయుండిరనే విషయాన్ని వారు కాదన్నారు. మరియు దానికి బదులుగా, ఈ ముగ్గురు పురుషమూర్తులు ఎల్లప్పుడు ఒకే ఒక్క దేవుడుగా కలిసియుండిరని వారు ధృవీకరించుచుండిరి.

ఈ ప్రకారం, మనము ఇతర మతముల చేత తరచుగా నిందింపబడుచున్నట్టు, క్రైస్తవులు ముగ్గురు దేవుళ్లను నమ్మడంలేదని సంఘం పూర్తిగా స్పష్టం చేసింది. దానికి బదులుగా, మనము ముగ్గురు పురుషమూర్తులుగా వెలయుచున్న ఒక్క దేవుని మాత్రమే – దైవికమైన ఒక్క వ్యక్తిని – నమ్ముచున్నాము.

> ఇస్లాం మతస్థులతో మాటలాడునప్పుడు వారు, త్రిత్వము గూర్చిన క్రైస్తవ దృక్పథము ముగ్గురు దేవుళ్లను లేక త్రిదేవవాదమును ధృవపరచుచున్నది తరచుగా చెప్పుచుందురు. సంఘ చరిత్రలో ఎవరైనను ఎప్పుడైనను దీనిని ధృవపరచలేదు ఎందుకనగా, తండ్రి దేవుడైయున్నాడు, కుమారుడు దేవుడైయున్నాడు, మరియు పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడను ధృవీకరణమునకు ప్రక్కపక్కనే, దేవుడు ఒక్కడే అనే ధృవీకరణము ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథం వరకు కనబడుచున్నది. సజీవుడు మరియు సత్యమైన దేవుడు ఒక్కడే ఉన్నాడు. దేవుడొక్కడే, వేరొక దేవుడు లేడు, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ ఆ ఒక్క దేవత్వములో పాలు పంచుకొనుచున్నారని చెప్పుకొనడం ద్వారా మాత్రమే మనము దేవుని ప్రత్యక్షతను గూర్చిన సంపూర్ణ అవగాహనను కలిగియుండునట్లు, వారు ఒక్క దేవత్వములో ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికి కలిగి జీవించుచున్నారనేది సంఘము ప్రయోగించుచుండిన భాషయైయుండినది గనుకనే మనము ముగ్గురు దేవుళ్లున్నారని ధృవపరచము. దేవుడొక్కడే, అట్లయినను పురుషమూర్తులు, ముగ్గురు. లేఖనములయందు మనకు బోధింపబడుచు, సంఘము చేత ధృవీకరించబడుచున్న విషయాలే, మతపరంగా ఈ విషయంలో మనతో పోటీపడుచున్న వారందరిలో నుంచి మనలను నిజమైన ప్రత్యేకమైనవారిగా ప్రదర్శించుచున్నవి.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్

ఈ ఆలోచన మరొక ప్రాచీన విశ్వాస ప్రమాణంలో – నైసియా విశ్వాస ప్రమాణములో – ఇలా విదితంగా వివరింపబడియున్నది:

> దేవుని అద్వితీయ కుమారుడును, ఒక్కడే ప్రభువునైన యేసు క్రీస్తు . . . తండ్రితో ఏకతత్వముగలవాడునైయున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నైసియా విశ్వాస ప్రమాణము కంటె అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఎక్కువ ప్రాథమికమైనదై యున్నందునుబట్టి, అది ఈ వివరమును విదితంగా పేర్కొనడం లేదు. అట్లయినప్పటికిని, ముగ్గురు పురుషమూర్తులుగా ఉనికిగలవాడైన ఒక్కడే దేవుని మనము నమ్ముచున్నామని నొక్కి వక్కాణింపబడుట వలన ఈ అభిప్రాయమును గూర్చిన అంతర్భావము అందులో అగుపిస్తుంది.

ముగ్గురు పురుషమూర్తులైయుండి ఒక్కడుగా వెలయుచున్న దేవునియందు క్రైస్తవులు నమ్మకముంచుచున్నారనే వాస్తవము క్రైస్తవ జీవితము విషయమై లెక్కలేనన్ని అంతర్భావములను కలిగియున్నది. ఉదాహరణకు, సాంప్రదాయికమైన క్రైస్తవ ఆరాధన ఎల్లప్పుడు పూర్తిగా త్రిత్వవాదియై యుంటున్నది: మనము త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులను ఆరాధిస్తాము, మరియు మన స్తుతి గానములను, వేడుకోలు ప్రార్థనలను వీరిలో ప్రతి ఒక్కరికి అర్పిస్తుంటాము. త్రిత్వములోని ఒకరి విషయంలో మన ప్రీతిని కనుపరచుచు మరొకరిని అలక్ష్యము చేయడమంటే, దేవునినే అలక్ష్యము చేయుచున్నామని అర్థం. మనము గౌరవము, సేవ మరియు మన ప్రేమను తండ్రి యెడలను, కుమారుని యెడలను మరియు పరిశుద్ధాత్మ యెడలను ప్రదర్శింపవలసినవారమైయున్నాము, ఎందుకనగా వీరు ఒక్క దేవుడైయున్నారు.

దేవుడు మరియు ఆయన ఉనికికి సంబంధించిన ప్రాథమికమైన క్రైస్తవ భావమును చర్చించాము గనుక, తండ్రియైన దేవుని గూర్చి, త్రిత్వములోని మొదటి పురుషమూర్తిని గూర్చి బైబిలు బోధిస్తున్న విశిష్టమైన విషయాలను గమనిస్తూ, “సర్వశక్తిగల తండ్రి” అనే పదజాలముపై మన దృష్టిని కేంద్రీకరించుదాము.

## సర్వశక్తిగల తండ్రి

సర్వశక్తిగల తండ్రిని గూర్చిన మన చర్చ నాలుగు భాగాలలో ఉంటుంది. మొదటిది, “తండ్రి” అనే నామము దేవుని గూర్చి లేఖనములలో ప్రయోగింపబడిన విధానమును చూస్తాము. రెండవది, తండ్రియైన దేవుని మూర్తిమత్వమును త్రిత్వముతో గల సంబంధములో యోచిస్తాము. మూడవది, ఆయన పితృతత్వపు స్వభావమును, తండ్రి పాత్ర వహించు ఆయన చేసే పనులను మనము అన్వేషిస్తాము. నాలుగవది, ఆయన శక్తిని గూర్చి మనము చర్చిస్తాము. మొదట, “తండ్రి” అనే నామము లేఖనములలో ప్రయోగింపబడిన విధానమును చూద్దాము.

### పేరు

> **“తండ్రి” అనే నామమును బైబిలు కనీసం మూడు ప్రత్యేకమైన అవగాహనలలో వాడుచున్నది. మొదటిది, దేవుడు సమస్తమునకు సృష్టికర్తయైయున్నాడను కోణంలో వాడబడింది. సంబంధిత క్రొత్త నిబంధనలోని ఉదాహరణము 1 కొరింథీ. 8:6లో చూడనగును, తండ్రిని సమస్తమును ఆయన నుండి కలిగిన ఒక రూపముగా ఇచ్చుట పౌలు గుర్తిస్తున్నాడు. ఒక్క విషయం, ఏమంటే, ఈ తొలి**

> అవగాహన చొప్పున దేవునిని తండ్రిగా సూచించు బైబిలు సంబంధమైన ప్రతి రిఫరెన్సు, త్రిత్వములోని మొదటి మూర్తిమత్వమును గూర్చిన రిఫరెన్సు అయ్యున్నదని గుర్తించడం ముఖ్యమైయున్నది. తండ్రి అనే పదము ప్రయోగింపబడుచున్న రెండవ సందర్భము విశ్వాసులు దత్తపుత్రులుగా చేసికొనబడిన దాని మూలమున దేవునితో కలిగియున్న సంబంధాన్ని సూచిస్తుంది. రోమా. 8:15లో, మనము దత్తపుత్రాత్మను పొందినవారమై ఆయనను "అబ్బా తండ్రీ" అని పిలుస్తున్నామని పౌలు చెప్పుచున్నాడంటే పౌలు, తండ్రిని రెండవ అవగాహన ప్రకారం ప్రయోగిస్తున్నాడు. చివరిగా, యేసు క్రీస్తునకు మరియు తండ్రికి మధ్య ఉన్న అసమానమైన సంబంధాన్ని సూచించడానికి "తండ్రి" అనే పదము ప్రయోగింపబడుతుంది. మొదటిది దేవునిని సృష్టికర్తగా తెలియజెప్పుతుంది, రెండవది ఆయనను విమోచకునిగా సూచిస్తుంది, మరియు మూడవది నిర్దిష్టంగా కుమారునితో సంబంధం గల తండ్రి యొక్క మూర్తిమత్వమును గూర్చి సూచిస్తుందని చెప్పుకొనడం ద్వారా ఈ మూడు వాడకములను మనము క్రోడీకరించవచ్చు.
>
> — డా. కీత్ జాన్సన్

దురదృష్టవశాత్తు, "తండ్రి" అనే పదాన్ని బైబిలు ప్రయోగిస్తున్న ప్రతిసారి, అది త్రిత్వములోని మొదటి పురుషమూర్తిని గూర్చి చెప్పుచున్నదని కొందరు క్రైస్తవులు అనుకుంటుంటారు, ఇదొక పొరపాటు. కాని క్రొత్త నిబంధన వచ్చు వరకు త్రిత్వ సిద్ధాంతము సుస్పష్టంగా బయలుపరచబడలేదు. దేవత్వములోని బహుత్వమును గూర్చిన కొంత జాగరూకతను సూచించునవి పాత నిబంధనలో అక్కడక్కడ కొన్ని సూచనలున్నాయి. కాని దేవుని ఏకత్వమును పాత నిబంధన అపరిమితంగా నొక్కి వక్కాణిస్తుంది.

గనుక, పాత నిబంధనలో దేవుడు "తండ్రి" అని పిలువబడినప్పుడు, అది కేవలము ఒక్క పురుషమూర్తిని మాత్రమే సూచించడంలేదు, కాని అది త్రిత్వమంతటికిని వర్తించు రిఫరెన్సుగా ఉంది. ఒక విధంగా, "తండ్రి" అనే నామము వాడబడుట తండ్రి యొక్క మూర్తిమత్వమును ఖచ్చితంగా ఉద్ఘాటిస్తుంది. కాని దేవుని ముగ్గురు పురుషమూర్తులను గూర్చి క్రొత్త నిబంధన స్పష్టముగా బయలుపరచక మునుపు, "తండ్రి" అనే నామముతో సహా దేవుని గూర్చి వాడబడిన పదములన్నియు కొంత మేరకు పూర్తి త్రిత్వమునకు వర్తించాయని జ్ఞాపకముంచుకొనడం ముఖ్యం. ద్వితీ. 32:6 మరియు యెషయా 63:16 మరియు యెషయా 64:8 వంటి వాక్యభాగాలలో "తండ్రి" అనే పదం పూర్తి దేవత్వమును ప్రస్తావిస్తుంది. ఒక దృష్టాంతము నిమిత్తము, పాత నిబంధనలో "తండ్రి" అనే నామము వాడబడిన ఒక్క ఉదాహరణను చూద్దాము. మలాకీ 2:10లో, ప్రవక్త ఈ ప్రశ్నలు అడుగుచున్నాడు:

> మనకందరికి తండ్రి యొక్కడే కాడా? ఒక్క దేవుడే మనలను సృష్టింపలేదా? (మలాకీ 2:10)

ఇచ్చట, పూర్తి దేవత్వము – తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మతో సహా - గూర్చి "తండ్రి"యని చెప్పబడుతుంది ఎందుకనగా మానవాళిని సృజించినప్పుడు పూర్తి దేవత్వము పాల్గొనింది. తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ, ఒక్కొక్కరు ఒక విధంగా భిన్నమైన పాత్ర వహించారని క్రొత్త నిబంధన స్పష్టం చేస్తుంది. కాని పాత నిబంధనలోని ఈ వాక్యభాగము దేవుని పురుషమూర్తులలో ఇటువంటి ప్రత్యేకతలను చూపించడం లేదు. దానికి బదులుగా, సృష్టిలో వారు వహించిన పాత్రల ప్రకారం "తండ్రి" అనే నామమును అది ముగ్గురు పురుషమూర్తులకు సామూహికంగా ఆరోపిస్తుంది.

విషయాలను మరింత జటిలం చేయడానికి, క్రొత్త నిబంధన రచయితలు పాత నిబంధనలో నుంచి తీసుకొనినట్టుగా, వారు కూడా త్రిత్వం మొత్తమును సాధారణ అవగాహన చొప్పున తండ్రిగా సూచించిన సందర్భములు ఉండినవి. ఉదాహరణకు, మత్తయి 5:45, మత్తయి 6:6-18, మరియు అపొ. 17:24-29లో, త్రిత్వం మొత్తం "తండ్రి"యని వర్ణింపబడియుండుట సంభవమే. ఈ వాక్య భాగాలలో, ఆ యా హేతువులనుబట్టి త్రిత్వం మొత్తం "తండ్రి" అని పిలువబడింది. కొన్ని పర్యాయాలు సృష్టి క్రమములో పూర్తి దేవత్వము పాల్గొనినందు వలన ఇలా పిలువబడింది. ఇతర సమయాలలో, దేవుని ముగ్గురు పురుషమూర్తులు మనము అనుసరించవలసిన నైతిక ప్రమాణమైయున్నందును బట్టి ఇలా సంభోదింపబడింది. మరొక పర్యాయం, దృష్టాంతము నిమిత్తం, మనము ఒక్క ప్రవచనాన్ని చూద్దాము. యాకోబు 1:17లో, మనము ఈ క్రింది మాటలు చదువుదుము:

> శ్రేష్టమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును (యాకోబు 1:17).

ఈ వచనమునకు ముందు, నైతికంగా దేవుని స్వభావము శుద్ధమైనదని యాకోబు తర్కిస్తున్నాడు. గనుక, దేవుని యొద్ద నుండి వచ్చు ప్రతి విషయము మంచిది, మరియు మంచిదై యున్న ప్రతి విషయం దేవుని యొద్ద నుండి వచ్చుననేది ఆయన ఇచ్చట చెప్పదలచిన విషయమైయున్నది. మంచి యీవులు మన త్రియేక దేవుని ముగ్గురు పురుషమూర్తులందరి నుంచి వచ్చుచున్నందు వలన, క్రైస్తవ అనువాదకులు తరచుగా దీనిని త్రిత్వమంతటికి సంబంధించిన ప్రస్తావనగా పరిగణిస్తారు. మరొకసారి, పాత నిబంధనలో ఉన్నట్టుగానే, ఇచ్చట తండ్రి యొక్క మూర్తిమత్వం నొక్కి వక్కాణింపబడుతున్నదని గమనించడం సహేతుకమైయున్నది. కాని కుమారుడు మరియు పరిశుద్ధాత్మ కూడా మనకు మంచి యీవులను సమకూర్చుచుందురని దృడీకరించుకొనడం ముఖ్యం.

అట్లయినప్పటికిని, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ నుంచి విశిష్టమైయున్న త్రిత్వములోని పురుషమూర్తిని సూచించడానికి లేఖనములు "తండ్రి" అనే పదమును మరొక కోణంలో ప్రయోగిస్తున్నాయనే విషయం కూడా స్పష్టంగానున్నది. ఈ విషయాన్ని మనము యోహాను 1:14, 18; యోహాను 5:17-26; గలతీ. 4:6; 2 పేతురు 1:17లో చూడగలము. ఈ సత్యమును తేటపరచుటకు రెండు ఉదాహరణములను మాత్రమే చూద్దాము. 2 యోహాను 9వ వచనములో, అపొస్తలుడు తాను రచించిన మాటలలో తండ్రికిని కుమారునికిని మధ్య గల ప్రత్యేకతను చూపిస్తున్నాడు:

> క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచియుండువాడు తండ్రిని కుమారుని కలిగియున్నవాడే (2 యోహాను 9).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యోహాను 14:16, 17లో, అపొస్తలులకు యేసు ఈ క్రింది అభయము నొసగుచుండిన సందర్భములో తండ్రి మరియు పరిశుద్ధాత్మలో గల ప్రత్యేకతలను తెలియజెప్పాడు:

> నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును (యోహాను 14:16, 17).

మొత్తం దేవత్వమును మరియు త్రిత్వములోని మొదటి పురుషమూర్తిని సూచించడానికి "తండ్రి" అనే నామము లేఖనములలో ఎలా వాడబడిందో మనము చర్చించాము కదా, అలాగైతే తండ్రియైన దేవుని పురుషమూర్తికి త్రిత్వములోని మిగిలిన ఇద్దరు పురుషమూర్తుల సంబంధంలో గల విశిష్టతను గూర్చిన మన చర్చను కొనసాగించడానికి ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నామని అర్థం.

## మూర్తిమత్వము

తండ్రి, కుమారునితోను మరియు పరిశుద్ధాత్మతోను కలిగియుండు సంబంధమును అనేక విధాలలో వర్ణించవచ్చు. కాని దేవశాస్త్ర చరిత్రలో, త్రిత్వమును గూర్చిన రెండు నిర్దిష్టమైన దృష్టికోణాలు తెరమీదికి వచ్చాయి. విశేషంగా, సత్తాశాస్త్ర త్రిత్వము మరియు మిత వ్యయ సంవిధాన త్రిత్వమునకు సంబంధించి మాట్లాడుకొనడం సర్వసామాన్యమైపోయింది. ఈ రెండు విధానాలు కూడా ఒకే త్రిత్వము – తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ – గూర్చి చెప్పుచున్నవి. కాని అవి దేవత్వములోని ముగ్గురు పురుషమూర్తుల మధ్య గల సంబంధం గూర్చి భిన్నమైన కోణాలను నొక్కివక్కాణిస్తున్నాయి.

ఒక ప్రక్క, మన దృష్టినంతా దేవుని ఉనికి మీదనే కేంద్రీకరించినప్పుడు, సత్తాశాస్త్ర త్రిత్వమును గూర్చి మాటలాడుకొనడం సాధారణ విషయమయ్యింది. "సత్తాశాస్త్రము" అనే పదం అస్తిత్వమునకు సంబంధించిన అని అర్థమిస్తుంది. గనుక, మనము సత్తాశాస్త్ర సంబంధమైన త్రిత్వమును గూర్చి మాటలాడుకొనునప్పుడు, త్రిత్వమునకు సంబంధించిన అస్తిత్వము లేక సారమును దృష్టిలో ఉంచుకుంటున్నాము. త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు ఒకరితో నొకరు ఎలా ఏకీకరింపబడినారు, వారు ఒకే సారమును ఎలా పంచుకొనుచున్నారని మనము ఆలోచిస్తున్నాము.

సత్తాశాస్త్ర దృష్టికోణం నుంచి చూస్తే, దేవుని ముగ్గురు పురుషమూర్తులు అనంతమైనవారు, నిత్యమైనవారు మరియు మార్చబడజాలనివారైయున్నారు. మరియు ప్రతి ఒక్కరు జ్ఞానము, బలము, పరిశుద్ధత, న్యాయము, మంచితనము మరియు సత్యము వంటి దైవికమైన ఒకే ధర్మములను కలిగియున్నారు.

మరొక ప్రక్క, దేవుని పురుషమూర్తులు పరస్పరం ఎలా స్పందిస్తారో, వ్యక్తిగత పురుషమూర్తులుగా ఒకరితో మరొకరు ఎలా సంబంధం కలిగియుంటారో అని మనము ఆలోచించునప్పుడు మనము మితవ్యయ సంవిధాన త్రిత్వము గూర్చి మాటలాడుకుంటున్నామని మాములుగా చెప్పుకుంటాము. "మితవ్యయ సంవిధానం" అనే పదము, గృహనిర్వాహకత్వమునకు సంబంధించిన అని అర్థమిస్తుంది. గనుక, మనము త్రిత్వమునకు సంబంధించి మితవ్యయ కోణంలో మాటలాడుకొనునప్పుడు, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ ఒకరితో మరొకరు విశిష్టమైన వ్యక్తిగత మూర్తిమత్వములుగా సంబంధాలు కలిగియుండు విధానమును మనము వర్ణిస్తున్నామని అర్థం.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము త్రిత్వమును మితవ్యయ సంవిధాన దృక్పథంతో చూసినప్పుడు, ఈ ముగ్గురు పురుషమూర్తులలో ప్రతి ఒక్కరు చేయడానికి వేర్వేరు కార్యభారములతో కూడిన విభిన్న బాధ్యతలు, విభిన్నమైన అధికార స్థాయి, మరియు విభిన్నమైన నియమిత కార్యములు కలిగియుంటున్నారు. తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ ఒకరితో నొకరు వారి వారి సంభాషణలలో నిమగ్నమైయుందురు. వారు ఒకరితో నొకరు ఒప్పందములు చేసికొందురు. ఒకరిపై నొకరు తమ చర్యలను చేపట్టుదురు. పరస్పరం అన్యోన్యముగా అనేకమైన ఇతర విధానాలలో ప్రతిస్పందించుచుందురు.

సత్తాశాస్త్రము మరియు మితవ్యయ సంవిధానముల కోణాలలో నుంచి కూడా, తండ్రియే మొదటి పురుషమూర్తి అని చెప్పబడుతుంది. సత్తాశాస్త్ర త్రిత్వములో తండ్రియే మొదటి పురుషమూర్తిగా పిలువబడుతున్నాడు ఎందుకనగా కుమారుడు తండ్రి వలన కలిగినవాడనియు, పరిశుద్ధాత్మ తండ్రి నుంచి వచ్చినవాడనియు చెప్పబడుతుంది.

కుమారుడు తండ్రి వలన కలిగినాడను విషయమును గూర్చి 1 యోహాను 4:9 ఏమి చెప్పుచున్నదో గమనించండి:

> **ఈ విధంగా దేవుడు ఆయన ప్రేమను మన మధ్య కనుపరచెను: మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను (1 యోహాను 4:9).**

"అద్వితీయ" అనే పదము మోనోజినిస్ అనే గ్రీకు పదము నుంచి పుట్టుచున్నది, మరియు అది తరచుగా ఏకైక/ఒక్కడే అని అనువదింపబడుతుంది. దురదృష్టవశాత్తు, కుమారుడు సృజింపబడినాడు గనుక ఆయన పూర్తిగా దైవికమైనవాడు కానట్టు అర్థమిచ్చుచున్నదని ఆది సంఘములోని కొందరు అనుకున్నారు. కుమారుడు "అద్వితీయ" అని పిలువబడుచున్నందునుబట్టి ఈనాడు సహితం కొందరు విభిన్న పూజలు చేయువారు కుమారుని దేవత్వమును ఒప్పుకొనరు.

ఈ అబద్ధ బోధను ప్రతిఘటించుటకు, కుమారుడు తండ్రి చేత నిత్యత్వముగా కలిగించబడినాడు లేక నిత్యత్వముగా పుట్టినవాడని క్రైస్తవులు సాంప్రదాయికంగా చెప్పుచుందురు. కుమారుడు ఉనికిలో లేనప్పటి సమయం లేదని ఈ పదజాలములు నొక్కివక్కాణిస్తున్నాయి. పంపబడనైయుండిన పరిశుద్ధాత్మను గూర్చి యేసు యోహాను 15:26లో మాటలాడిన తీరును గమనించండి:

> **తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును (యోహాను 15:26).**

"బయలుదేరు" అనే పదజాలము ఎక్పొరియోమయ్ అనే గ్రీకు పదమునకు అనువాదమైయున్నది, మరియు అది చాలాసార్లు "బయటకి వచ్చు" అని అర్థమిచ్చుచున్నది. సాంప్రదాయికంగా, ఈ వచనము పరిశుద్ధాత్మ ఉనికి యొక్క మూలమును సూచించుచున్న దానిగా అర్థం చేసుకొనబడుతుంది.

దురదృష్టవశాత్తు, ఇటువంటి వాక్యభాగాలు పరిశుద్ధాత్మ నిత్యత్వము గలవాడు కాడు లేక పూర్తిగా దైవికమైనవాడు కాడని కొందరు తప్పుగా అర్థం చేసుకొనేట్టు చేసాయి. గనుక, పరిశుద్ధాత్మ త్రిత్వములో



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సంపూర్ణ సభ్యుడైయున్నాడని, ఆయన పురుషత్వము నిత్యత్వముగా తండ్రి నుంచి బయలుదేరుచున్నప్పటికీ, ఆయన పూర్తిగా దైవికమైనవాడని పట్టుబట్టి చప్పడానికి సాంప్రదాయికమైన క్రైస్తవ దేవశాస్త్రము తగు జాగ్రత్త వహించింది.

సత్తాశాస్త్ర త్రిత్వము ప్రకారము మొదటి పురుషమూర్తియై యుండుటతో పాటు, తండ్రి మితవ్యయ సంవిధాన త్రిత్వములో కూడా మొదటి వ్యక్తియని చెప్పబడుతుంది. మితవ్యయ సంవిధాన దృష్టికోణంలో చూస్తే, తండ్రి "మొదటి వ్యక్తియై"యున్నాడని చెప్పబడుతుంది ఎందుకనగా, మానవ రీత్యా తండ్రియైనవాడు తన ఇంటివారందరిపై అధికారము కలిగియున్నట్టే, మొదటి పురుషమూర్తియైయున్న తండ్రి మిగిలిన ఇద్దరు పురుషమూర్తులపై సర్వాధికారము కలిగియున్నాడు.

తండ్రి, కుమారునిపై అనేక విధాలుగా అధికారముగలవాడై యున్నాడని మనము చూడవచ్చు. ఉదాహరణకు, కుమారుడు తండ్రి చిత్తమును నెరవేరుస్తాడు, ఈ విషయాన్ని మనము యోహాను 6:40లో చూడవచ్చు. ఎఫెసీ. 1:20-22 వంటి వాక్యభాగముల ప్రకారం కుమారుడు తన అధికారమును మరియు రాజ్యమును తండ్రి నుంచి పొందును. వాస్తవానికి, కుమారుని రాచరికము తండ్రి రాచరికము ఆధీనములో ఉంటున్నదని లేఖనములు మనకు పదే పదే తెలియజెప్పుచున్నవి. కీర్తనలు 110:1 మరియు హెబ్రీ. 1:3-4లో చెప్పబడుచున్నట్టుగా యేసు, దేవుని కుడి చేతి వైపున, అనగా దేవుని సింహాసనమునకు కుడి ప్రక్కన కూర్చుండియున్నాడని తరచుగా మనకు ఎదురయ్యే అభిప్రాయంలో మనము దీనిని చూడవచ్చు. దేవుని కుడి చేతి వైపు, నిశ్చయంగా, గౌరవము మరియు బలము గల స్థలమైయున్నది, కాని అదే స్థలము సింహాసనం కాదు. చిట్టచివరకు, 1 కొరింథీ 15:24లో పౌలు చెప్పుచున్నట్టుగా, కుమారుడు తన రాజ్యమును తండ్రికి అప్పగిస్తాడు. ఒక్క మాటలో చెప్పుకుంటే, మితవ్యయ సంవిధాన త్రిత్వములో, తండ్రి కుమారునిపై అధికారముగలవాడై యున్నాడు.

> తండ్రికిని మరియు కుమారునికిని మధ్య గల సంబంధం మరియు వారి అధికారము వినియోగింపబడుటను గూర్చిన ప్రశ్న క్లిష్టమైనదే. కాని, వాస్తవానికి అది త్రిత్వము లోపలే తండ్రి మరియు కుమారుడు వహించు పాత్రల మధ్య నున్న విశిష్టతతో లోబడు పరాధీనతపై ఆధారపడియున్నది, మరియు ఆయన పాత్రలో కుమారుడు స్వతాహాగా తండ్రి చిత్తమునకు ఆధీనుడైయున్నాడు.. ఆయన తనను తాను తండ్రి చిత్తమునకు లోబడుటకు ఇహలోకానికి వచ్చాడు గనుక సమస్త అధికారము తండ్రిదే. కాని అదే సమయంలో ఇవి తండ్రి కుమారున్ని ప్రేమించడం, కుమారుడు తండ్రిని ప్రేమిస్తూ, త్రిత్వము పరిధిలో వారు ఒకరి నొకరు సంతుష్టిపరచుకుంటూ గౌరవించుకొనడంతో కూడిన అనురాగసహితమైన అనుబంధములైయున్నవి. కాబట్టి, మనము ఈ విషయాన్ని అనగా, వారు వహించు పాత్రలు మరియు వారు ఆనందంతో అనుభవించుచుండు అనురాగముల మధ్య గల తేడాను, ఒక రీతిలో విపులంగా విప్పాల్సి ఉంటుంది.
>
> — డా. సైమన్ వైబర్ట్

అదే విధంగా, తండ్రికి పరిశుద్ధాత్మపై అధికారము కలదు. ఉదాహరణకు, లూకా 11:13 మరియు ఎఫెసీ. 1:17లో మనము గమనిస్తున్నట్టుగా, తండ్రి పరిశుద్ధాత్మను పంపునని మనకు తరచుగా

తెలియజెప్పబడుతుంది. అపొ. 10:38 ప్రకారం, కుమారునికి పరిశుద్ధాత్మ శక్తిని అనుగ్రహించినవాడు తండ్రియే అని కూడా మనము తెలుసుకుంటున్నాము. లేఖనముల యందంతటను, తండ్రి చిత్తమును నెరవేర్చు ఆదేశములను ఆయన నుంచి పొందుచు, పరిశుద్ధాత్మ ఈ లోకములో దేవుని ప్రతినిధియైయున్నాడు. మితవ్యయ సంవిధాన త్రిత్వములో, తండ్రి కుమారునిపై అధికారము కలిగియున్న విధంగానే, పరిశుద్ధాత్మపై కూడా అధికారము కలిగియున్నాడు.

> తండ్రి అధికారము ఎల్లప్పుడు అనురాగసహితమైన అధికారమైయుంటుంది. తండ్రి అధికారము కుమారుని ప్రేమించు అధికారమైయున్నది, కుమారుడు మహిమపరచబడవలెనని ఆ ప్రేమ ఆశిస్తుంది, అలాగే కుమారుడు కూడా తన తండ్రి మహిమపరచబడవలెనని ఆశిస్తుంటాడు. చివరగా, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ యొక్క చిత్తముల మధ్య అభిప్రాయభేదం ఉంటుందనే అభిప్రాయం, ఒక విధంగా హాస్యమయమవుతుంది ఎందుకనగా కుమారుడు మరియు పరిశుద్ధాత్మ కూడా నిత్యము తండ్రి చిత్తమునే నెరవేర్చగోరినట్లయితే, తండ్రి నిత్యము కుమారున్ని మరియు పరిశుద్ధాత్మను మహిమపరచుచు గౌరవించాలని కోరుచున్నట్లయితే, అవశ్యముగా దేవుని జీవితంలో చిత్తము గూర్చిన ఏకగ్రీవత, ప్రేమ గూర్చిన ఏకగ్రీవత ఉంటుంది; ఎందుకనగా, ఈ త్రిత్వ సహవాసంలో ఏకగ్రీవత కలదు.
>
> — డా. స్టీవ్ బ్లేక్ మోర్

లేఖనములలో "తండ్రి" అనే నామము ఎలా వాడబడుతుందో, మరియు తండ్రి యొక్క మూర్తిమత్వము గూర్చి తెలుసుకున్న మనము ఇప్పుడు సృష్టి మరియు మానవాళిపై గల ఆయన పితృత్వము గూర్చి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాము.

## దైవ పితృత్వము

దేవుని పితృత్వమును వివరంగా వర్ణించక మునుపు, దేవుని పితృత్వమును గూర్చి తెలియజేయు అనేక లేఖనములు, దేవుడు తన త్రియేక స్వభావమును స్పష్టంగా బయలుపరచక మునుపటి నుంచే పాత నిబంధనలో కలవనే విషయాన్ని సూచింపవలసి ఉంటుంది. ఈ వాక్య భాగాలలో, "తండ్రి" అనే పదం ఆరంభములో మొత్తం త్రిత్వమును సూచిస్తుంది, కేవలము తండ్రి యొక్క మూర్తిమత్వమునే కాదు.

అట్లయినను, తండ్రి యొక్క పితృత్వమును క్రొత్త నిబంధన ప్రాథమికంగా తండ్రి యొక్క మూర్తిమత్వముతో ముడిపెడుతుంది. కాబట్టి, ఈ పాత నిబంధన వాక్యభాగాలలో తండ్రి యొక్క మూర్తిమత్వముపైగల ఉద్ఘాటింపును గమనించడం న్యాయసమ్మతమే.

దేవుని పితృత్వమునకు మనము చర్చింపగల అనేక కోణాలున్నాయి. కాని లేఖనములలో ఎక్కువ ముఖ్యమైనవైయున్న మూడింటిపై మాత్రమే మన దృష్టిని కేంద్రీకరిస్తాము. మొదటిది, సృష్టికర్తగా తండ్రి పాత్ర ఏమైయున్నది. రెండవది, ఆయన సృజించిన సృష్టి మరియు మానవాళిపై రాజుగా ఆయన

స్థానమునకు సంబంధించిన పితృత్వము. మూడవది, తండ్రి తన ప్రజలనెడు కుటుంబమునకు శిరస్సైయున్నాడను అభిప్రాయం. సృష్టికర్తగా పితృత్వ కోణంలో గల పాత్రను అన్వేషించుటతో మొదలుపెట్టుదాము.

## సృష్టికర్త

విశాలమైన దృక్పథంతో చూసినట్లయితే, లేఖనము తండ్రిని కొన్ని పర్యాయాలు, ఆయన తాను సృజించిన సమస్తమునకు తండ్రియైయున్నాడని సూచిస్తుంది. ఉదాహరణకు, ఈ విషయాన్ని మనము ద్వితీ. 32:6; యెషయా 43:6, 7; యెషయా 64:8; మలాకీ 2:10 మరియు లూకా 3:38 మొదలగు వాక్యభాగాలలో చూడగలము.

ఉదాహరణకు, అపొ. 17:26-28లో పౌలు ఏథెన్సులోని ప్రజలతో చెప్పుతున్న మాటలు ఒకసారి వినండి:

> మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె, మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు (అపొ. 17:26-28).

గ్రీకు దేవతల రాజు అయిన జియుస్ మానవులను సృజించినందున అతడు వారికి తండ్రియైయుండెనని అన్యమతారాధికులైన కవులు, క్లీన్తెస్ మరియు అరాటస్, చెప్పిన విషయాన్ని ఇచ్చట పౌలు ఉల్లేఖించాడు. సహజంగానే, గ్రీకు దేవతల రాజు కాదు, కాని బైబిలు దేవుడు అసలైన సృష్టికర్తయని పౌలు నొక్కివక్కాణించాడు. కాని దేనినైనను సృష్టించుటయనగా దానికి తండ్రియైయుండుటయే అనే ఆలోచనను కూడా పౌలు ధృవీకరించాడు.

> బైబిలు మానవ భాషలో వ్రాయబడింది. మానవులమైన మనము సృష్టికర్తగా దేవునితో కలిగియున్న సంబంధము, తరచుగా తండ్రికిని ఆయన పిల్లలకును మధ్య నుండు సంబంధంగా వ్యక్తం చేయబడింది. ఈ సందర్భం చొప్పున, దేవుని పితృత్వము మన మూలమును మరియు ఆయన అధికారమును సూచిస్తుంది.
>
> — డా. పాల్ ఛాంగ్, అనువాదము

మానవ తండ్రులు తమ పిల్లల పట్ల సహనముగలవారైయుండు రీతినే, సృష్టిపై గల దేవుని సాధారణ పితృత్వము పతనమైన మన ప్రపంచం పట్ల, ప్రత్యేకించి పాపిష్టియైన మానవుల పట్ల, గొప్ప సహనమును చూపించునట్లు ఆయనకు ప్రోత్సాహకమిస్తుంది. అలాగని, సృష్టికి ఎల్లప్పుడు తీర్పు తీర్చకుండా ఉంటాడని దీని అర్థం కాదు. కాని ఆయన ఎందుకు కోపించుటకు నిదానించువాడును,

కనికరము చూపుటకు వేగిరపడువాడునైయున్నాడో ఇది వివరిస్తుంది. కీర్తనలు 145:8, 9 వచనాలలో ఈ విధంగా వ్రాయబడియున్నది:

> యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు, ఆయన దీర్ఘశాంతుడు కృపాతిశయముగలవాడు. యెహోవా అందరికి ఉపకారి; ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి (కీర్తనలు 145:8, 9).

సృష్టికర్తగా దేవుడు వహించిన పాత్రను చూచిన తరువాత, రాజైయుండు ఆయన పాత్రకును ఆయన పితృత్వమునకును గల సంబంధమేమిటో ఇప్పుడు చూద్దాము.

### రాజు

ప్రాచీన టర్కీ బాల్కన్ రాష్ట్రాలలో, మానవులైన రాజులను ప్రజలు తమ తండ్రులుగాను, తమ ప్రజలను తమ పిల్లలుగా రాజులైనవారు ప్రస్తావించుట సర్వసాధారణమైన సంగతైయుండినది. ఈ భాష తరచుగా లేఖనములలో కూడా ప్రతిబింబిస్తుంది. ఉదాహరణకు, ఇశ్రాయేలీయులు దావీదును తమ తండ్రిగా ప్రస్తావించారు ఎందుకనగా ఆయన వారి రాజైయుండెను. సహజంగానే, ఇశ్రాయేలీయులలో కొందరు ప్రత్యక్షంగా దావీదు సంతానమైయుండిరి, గనుక అక్షరార్థంగా ఆయన వారి పితామహుడైయుండెను. కాని దేశం మొత్తం దావీదును వారి తండ్రిగా ప్రస్తావించినప్పుడు, ఆయన వారి రాజైయుండెనని వారు భావించారు. మార్కు 11:10 చూచినట్లయితే, జనసమూహము ఏమని కేకలు వేయుచుండిరో అర్థమవుతుంది:

> వచ్చుచున్న మన తండ్రియైన దావీదు రాజ్యము స్తుతింపబడుగాక! (మార్కు 11:10).

ఇక్కడ, ఇశ్రాయేలుపై గల దావీదు యొక్క పితృత్వము, ఆయన రాజరికముతో సుస్పష్టమైన సంబంధంగలదైయున్నదని తెలుస్తుంది. ఇదే విధంగా, అపొ. 4:25, 26లో, సంఘము దేవునిని ఈ క్రింది విధంగా ఘనపరచింది:

> "అన్యజనులు ఏల అల్లరి చేసిరి? ప్రజలెందుకు వ్యర్థమైన ఆలోచనలు పెట్టుకొనిరి? ప్రభువు మీదను ఆయన క్రీస్తు మీదనుభూరాజులు లేచిరి,అధికారులును ఏకముగా కూడుకొనిరి" అని నీవు పరిశుద్ధాత్మ ద్వారా మా తండ్రియు నీ సేవకుడునైన దావీదు నోట పలికించితివి (అపొ. 4:25, 26).

మరొక పర్యాయం, దావీదు ఇశ్రాయేలీయుల తండ్రియని సంబోధింపబడుతున్నాడు ఎందుకనగా ఆయన ప్రభువు చేత అభిషేకింపబడినవాడై, ప్రభువు సింహాసనం మీద కూర్చుండిన రాజై, శత్రువులకు వ్యతిరేకంగా చేయబడిన యుద్ధములలో ఆయన ఇశ్రాయేలీయులను నడిపించినవాడై యుండెను. కాని ప్రాచీన కాల ప్రజలు రాజులను తమ తండ్రులనుగా ఎందుకు ప్రస్తావించారు?

> ప్రాచీన ప్రపంచంలోని రాజులు తమ్మును తాము "తండ్రులు" అని పిలుచుకున్నారు ఎందుకనగా వారు తమ్మునుతాము తండ్రికి తగ్గ గుణములు గలవారిగా – వారి

> ప్రజలను గూర్చి చింతించుచుండినవారిగా, ప్రజల అవసరములను తీర్చుచున్నవారిగా, వారిని కాపాడుతున్నవారిగా, మొదలగునవి – చిత్రీకరించుకొనుచుండిరి ఇప్పుడు, వాస్తవికముగా, అదంతా కేవలము ఒక ప్రచారమైయుండిందని తెలుస్తుంది ఎందుకనగా ప్రాచీన ప్రపంచములోని రాజులు అత్యధికంగా ప్రజలకు సేవ చేయుటకు బదులుగా తమ సొంతం కోసమే పనులు చేయుచు, చేయించుచుండిరి. కాని అదే సమయంలో, దేవుడు తనను ఇశ్రాయేలీయులకు ప్రత్యక్షపరచుకున్నప్పుడు, రాజులను గూర్చి తండ్రులని సామాన్యముగా తలంచబడుచుండిన ఇదే తీరును ఆయన ఉపయోగించాడు. దేవుడు మన తండ్రియై, మన రాచరిక తండ్రియై, సామ్రాజ్య సంబంధ తండ్రియైయుండుట విషయమైతే, అదొక ప్రచారం కానే కాదు; అది నిజం. దేవుడు మనలను గూర్చి చింతిస్తున్నాడు. మనకు సమస్తమును సమకూర్చుతున్నాడు. తండ్రి తన పిల్లలను కాపాడు రీతిలో మనలను కాపాడుతున్నాడు. కాబట్టి ఆయన తన సకల సామ్రాజ్యమునకు, తన రాజ్యమునకు తండ్రియైయున్నాడు.
>
> — డా. రిచర్డ్ ప్రాట్, జూ.

మానవులైయుండిన రాజులు వారి ప్రజలకు తండ్రులైయుండిరని పిలవబడుతున్న విధంగానే, దేవుడు “తండ్రి”యని పిలువబడుతున్నాడు ఎందుకనగా ఆయన ప్రపంచములోని రాజులందరిని పరిపాలించిన గొప్ప రాజైయున్నాడు, మరియు ఆయన తానేర్పరచుకున్న ఇశ్రాయేలు జనాంగమును ప్రత్యక్షంగా పరిపాలించాడు.

యెషయా 63:15-16లో ప్రభువు యొక్క పితృత్వమును వివరిస్తున్న విధానాన్ని గమనించండి:

> పరమునుండి చూడుము మహిమోన్నతమైన నీ పరిశుద్ధ నివాసస్థలమునుండి దృష్టించుము. నీ ఆసక్తి యేది? నీ శౌర్యకార్యములేవి? నాయెడల నీకున్న జాలియు నీ వాత్సల్యతయు అణగి పోయెనే. . . . యెహోవా, నీవే మాతండ్రివి, అనాదికాలమునుండి మా విమోచకుడని నీకు పేరే గదా (యెషయా 63:15-16).

ఇక్కడ, దేవుడు “తండ్రి”యని సూచింపబడుతున్నాడు ఎందుకనగా ఆయన పరలోకంలో సింహాసనాసీనుడై యున్నాడు, సృష్టి యావత్తును సామాన్యంగాను, ఇశ్రాయేలు మరియు యూదా గోత్రములవారిని ఒక ప్రత్యేకమైన విధానంలో ఏలుచున్నాడు. నిర్దిష్టంగా, దైవికమైన రాజు తన సైన్యములను యుద్ధములోనికి నడిపించి, శత్రువుల నోడించుట ద్వారా తన ప్రజలకు విమోచనము కలుగజేయవలెననునది ఇచ్చట విన్నపమైయున్నది.

ఒక తండ్రి తన పిల్లల విషయమై చింతిస్తూ తగు శ్రద్ధ వహించుచుండు విధంగా, దైవికమైన మన రాజు మనలను గూర్చి చింతించుచున్నాడని తెలియడము మనకు గొప్ప ఆత్మస్థైర్యమును మరియు ఆదరణను కలుగజేస్తుంది. ఈ లోకంలోని చెడులను మనంతట మనము ఎదిరించగల సమర్థవంతులము కాము. కాని తండ్రిగా మనలను ప్రేమించుచున్న దైవికమైన మన రాజు, మనకు సత్వరమే సహాయం చేస్తాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాస్తవానికి, ఆయన శిష్యులు “పరలోకమందున్న మా తండ్రీ” అని ప్రార్థించవలసినదిగా ఆయన వారికి ఉపదేశించినప్పుడు, అది ప్రభువు ప్రార్థనలో యేసు నేర్పించిన విషయాలలో ఇదొకటైయున్నది. ప్రభువు ప్రార్థనలోని ఈ విన్నపములో, దేవుడు పరలోకమందున్న మన తండ్రియని అంగీకరింపబడుతుంది. మరియు బైబిలంతటిలోను, పరలోకమును గూర్చిన ప్రతిరూపము ఒకటే అయ్యున్నది: అది దేవుడు సింహాసనాసీనుడై యుండు చోటైయున్నది, అచ్చట నుంచి ఆయన రాజుగా సర్వలోకమును ఏలుచున్నాడు. గనుక, ఆయన శిష్యులు “పరలోకమందున్న మా తండ్రీ” అని ప్రార్థించవలసినదిగా యేసు వారికి చెప్పినప్పుడు, దేవుడు వారి రాజరికపు తండ్రి, పరలోకమందు సింహాసనాసీనుడైయున్న దైవికమైన రాజైయున్నాడనే భావంతో వారు ప్రార్థించాలని యేసు భావించాడు. మనకు అవసరమైయుండు అనుదిన ఆహారము దేవుడు మనకు అనుగ్రహిస్తాడు, మన పాపములను క్షమిస్తాడు, శోధనలలో పడనియ్యడు, దుష్టుని నుంచి మనలను తప్పిస్తాడనే మన ఆత్మ విశ్వాసం, మనలను ప్రేమిస్తున్న రాజుగా, పేర్కొనబడిన వీటన్నిటినీ చేయడానికి ఆయన శక్తి మరియు కోరికగలవాడైయున్నాడనే వాస్తవంపై ఆధారపడియున్నది.

దేవుడు సృష్టికర్త మరియు రాజైయున్నాడను విషయాలను మనస్సులో ఉంచుకొని, ఆయన యొక్క పితృత్వ కోణం ప్రకారం, కుటుంబమునకు శిరస్సుగా ఆయన వహించు పాత్ర ఏమైయున్నదో ఇప్పుడు మనము తెలిసికొనగలము.

## కుటుంబమునకు శిరస్సు

> దేవశాస్త్రంలో కాపరత్వపు అంతర్భావాలు ఎల్లప్పుడు ఉన్నాయనేది నాకు ఆసక్తికరమైన విషయాలలో ఒకటైయున్నది. మనము నమ్ముచుండు విషయం మనము ఎటువంటివారమైయుందుమో దానిపై ప్రభావం చూపుతుంది, మరియు తండ్రియైన దేవుని విషయంలో ఇది నిజం. అది రెండు విధాలుగా – మంచి తండ్రులను కలిగియున్నవారి విషయంలోను, కలిగియుండనివారి విషయంలోను – పనిచేస్తుందనుకుంటున్నాను. నేను మంచి తండ్రిని కలిగియుండుట నా అదృష్టంగా భావిస్తున్నాను, గనుక దేవుడు నా పరలోకమందున్న తండ్రియైయున్నాడని నేను ఆలోచించడానికి నేనెప్పుడైనను కష్టపడలేదు. మా నాన్నగారు నాకు తెలియజెప్పిన విషయాలు, నా కొరకు చేసిన పనులు, మేము ఒకరితో నొకరము కలిగియుండిన సంబంధాలు మొదలగునవి అన్ని కూడా – చాలా చాలా ప్రాముఖ్యమైయుంటూ, తండ్రియైన దేవుని గూర్చి నాలో చాలా నిర్మాణాత్మకమైన అవగాహనను పుట్టించాయి. కాని గడిచిన సంవత్సరములలో పితృత్వమనేది చాలా వ్యతిరేకార్థకమైనదై, చాలా సవాళ్లతో కూడినదై, చాలా కష్టమైనదై యుండినవారిని నేను కలుసుకున్నాను మరియు వారితో కూడా పనిచేసాను. అయితే ఒక విషయం నాకు జ్ఞాపకమున్నది. ఏమంటే, ఒక విద్యార్థినితో సమయము గడుపుచుండిన సందర్భములో, “దేవుడు నాకు, నేను ఎన్నడైనను కలిగియుండని తండ్రి అయ్యాడు” అని ఆమె నాతో అన్నది. కాబట్టి, దేవుని పితృత్వమును మనము పరిశీలనగా పరిశోధించినప్పుడు, అది కొరతగల

పరిస్థితియని అనిపించినప్పటికిని, మనము వాస్తవంగా మన ఇహలోక తండ్రుల విషయంలో అనుభవించినా లేక అనుభవించకపోయినా, దేవుని హృదయం మాత్రం మనవైపే అభిముఖమైయున్నదనే విషయాన్ని నేర్చుకోడానికి మనము ఆరంభిస్తామని నేను నమ్ముతున్నాను.

— డా. స్టీవ్ హార్పర్

కుటుంబమునకు శిరస్సును గూర్చిన మనోగతం అందరికీ సుపరిచితమే. సర్వసాధారణంగా తల్లి లేదా తండ్రి, తాత లేదా తాతమ్మ, లేదా ఇతర బంధువు ఒక కుటుంబమునకు లేక కుటుంబ సభ్యులందరికీ నాయకత్వము వహిస్తూ, ముఖ్యమైన నిర్ణయములు తీసుకుంటుంటారు. ఇది ఇలా ఉండగా, దేవుడు తన ప్రజలతో కలిగియున్న సంబంధమును లేఖనములు తరచుగా ఇదే రీతిలో వర్ణిస్తాయి.

అప్పుడప్పుడు పాత నిబంధనలో, దేవుడు మానవాళి కుటుంబమునకు శిరస్సైయున్నాడను క్షణికమైన దర్శనము మనకు లభిస్తుంది. ఉదాహరణకు, ఆది. 5:1-3లో, ఆదాము తన కుమారుడైన షేతుతో కలిగియుండిన సంబంధాన్ని వర్ణించిన విధంగానే, దేవుడు ఆదాముతో కలిగియుండిన సంబంధాన్ని మోషే వర్ణిస్తున్నాడు.

అయినప్పటికీ, పాత నిబంధనలో అతి తరచుగా, దేవుడు ఇశ్రాయేలు జనాంగమునకు కుటుంబ శిరస్సైయున్నట్టు చిత్రీకరింపబడియున్నాడు. ద్వితీ. 1:31, కీర్తనలు 103:13, మరియు సామెతలు 3:12 మొదలగు చోట్ల ఆయన తన ప్రజల పట్ల ప్రదర్శించిన శ్రద్ధలో ఈ విషయాన్ని మనము గమనించవచ్చు. ఉదాహరణకు, హోషేయ 11:1లో గల మాటలు చదవండి:

> **ఇశ్రాయేలు బాలుడైయుండగా, నేను అతని యెడల ప్రేమ కలిగి, నా కుమారుని ఐగుప్తు దేశములో నుండి పిలిచితిని (హోషేయ 11:1).**

ఆయన ఇశ్రాయేలు జనాంగమును దాని బాల్యము నుంచే ప్రేమించుచున్న తండ్రియని ఇచ్చట ప్రభువు తనను తాను చిత్రీకరించుకుంటున్నాడు. దేవుడు ఇశ్రాయేలు కుటుంబానికి శిరస్సైయున్నాడని వర్ణింపబడిన విషయాన్ని కూడా మనము సంఖ్యా 12:7లో చూడవచ్చు, ఇచ్చట ప్రభువు మోషే గూర్చి ఇలా ప్రస్తావిస్తున్నాడు:

> **అతడు, నా సేవకుడైన మోషే, నా యిల్లంతటిలో నమ్మకమైనవాడు (సంఖ్యా 12:7)**

"యిల్లు" అనే పదము, బెయిత్ అనే హెబ్రీ పదమునకు అనువాదమైయున్నది. ఇది ఒక నివాసముగా ఉపయోగింపబడు కట్టడమును మాత్రమే కాదు, కాని ఆ కట్టడములో నివాసముండు వారిని సహితం సూచించుచుండిన సామాన్య పదమైయున్నది. ప్రజలను పరిపాలించుచు, కుటుంబమునకు శిరస్సైయున్నవాని ఆస్తిపాస్తులను నిర్వహించుచున్న ఒక కుమారుడు లేక దాసుడుగా మోషే ఇచ్చట వర్ణింపబడియున్నాడు, ఇది కుటుంబముగా నున్న ఇశ్రాయేలు జనాంగమునకు దేవుడు శిరస్సైయున్నాడనే అంతర్భావమునిచ్చుచున్నది.

సహజంగానే, కుటుంబముగా నున్న తన ప్రజలకు దేవుడు శిరస్సైయున్నాడను వర్ణన క్రొత్త నిబంధనలో కొనసాగుతుంది. మానవ తండ్రులు తమ పిల్లలకు సమకూర్చుచుండు విధానంలోనే, పరలోకమందున్న తండ్రి మన ప్రార్థనలకు ప్రత్యుత్తరమిచ్చునని మత్తయి 7:9-11, లూకా 11:11-13లోని యేసు ఉపదేశమైయున్నది. యోహాను 1:12, 13 మరియు 1 యోహాను 2:29, 1 యోహాను 3:1 ప్రకారం, మనము ఆయన కుటుంబములోనికి జన్మించినందునుబట్టి తండ్రి మనలను ప్రేమిస్తున్నాడని మనము తెలిసికొనగలము. మానవ తండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణలో పెట్టుచుండునట్లు, మన మేలు కొరకే ప్రభువు మనలను క్రమశిక్షణలో పెట్టుననే విషయాన్ని మనము హెబ్రీ. 12:5-10లో చూడగలము. 1 తిమోతి 3:15 మరియు 1 పేతురు 4:17 వంటి వాక్యభాగాలలో, సంఘము దేవుని ఇల్లు మరియు కుటుంబమని ప్రస్తావించబడింది.

> దేవుని పితృత్వమునకు సంబంధించినవి బ్రహ్మాండమైన కాపరత్వ అంతస్సూచనలున్నాయని నేను నమ్ముతున్నాను. మనము వెంటనే అసహాయంగా భావిస్తున్నది ఏమిటంటే: దేవుడే తండ్రి. లేఖనాలలో తండ్రియైనవాడు ఎలా ఉన్నాడు, దేవుడనేవాడు ఎలా ఉన్నాడనేది ఒక అసామాన్యమైన దృశ్యమని నేను భావిస్తున్నాను. కాబట్టి కుటుంబము దేవునికి చాలా, చాలా ప్రాముఖ్యమైన విషయమైయున్నదని మనము ఆదినుంచే చూస్తున్నాము. "ఆలకించండి, ధర్మశాస్త్రము మరియు దేవుని ప్రేమ శాశ్వతంగా నిలిచియుండేట్టు నేనిలా చేయబోతున్నానని" దేవుడైన యెహోవా ద్వితీ. 6వ అధ్యాయంలో సెలవిచ్చిన దినము నుంచే, ఆయన ఈ కార్యమును కుటుంబముల ద్వారా చేయబోవుచుండెనని నేను నమ్ముతున్నాను. అది తలితండ్రులు స్నేహపూర్వకంగా పిల్లలతో భుజం భుజం కలుపుతూ, వారితో కూడా కలిసిమెలిసి జీవించుచుండు నట్లుంటుంది, గనుక మహత్తరమైన కార్యాలు చేయబడుతుంటాయనేది స్పష్టమవుతుంది. కుటుంబమంటే దేవునికి అపరిమితంగా ప్రాముఖ్యమైనదైయున్నది. ఈ లోకరీతిగా చూచినట్లయితే తండ్రులు తమ కుటుంబాలకు కీలకమైనవారై యున్నారని గమనిస్తాము. కాపరత్వ అంతర్భావములకు సంబంధించినంత వరకు, తండ్రులు సుస్థిరులు, బలమైనవారై యున్నంత మేరకు సంబంధిత సంస్కృతులు సహితం బలంగా ఉంటున్నాయనే విషయాన్ని ప్రపంచమందంతటా చూడవచ్చు. సంస్కృతులలో తండ్రులు బలహీనులైనప్పుడు, తత్ఫలితంగా సంస్కృతులు బలహీనమైనప్పుడు, అచ్చట మాతృత్వము చేత మార్పిడి చేయబడజాలనంతగా బలహీనపరచు క్రియాశీలముంటుంది. మనకు బలమైన తల్లులు అవశ్యకమైయున్నారు, ఇందులో ఎటువంటి సందేహం లేదు, కాని తండ్రులు బొత్తిగా కీలకమైనవారైయున్నారు గనుక అదే క్రియాశీలకమును మనము దేవుని పితృత్వములో చూడగల ఒక విషయమైయున్నదని నేననుకుంటున్నాను. కుటుంబంలో, సమాజంలో పితృత్వము కొరవడినప్పుడు, దూషణ పెరిగిపోతుంది, విద్యాభ్యాసం తగ్గిపోతుంది, నేరాలు ఘోరాలు ఎక్కువవుతుంటాయి. కాబట్టి దేవుడు తండ్రియై యుండుటను

గూర్చి నీవు బలహీనమైన భావన కలిగియున్నప్పుడు, పితృత్వమును గూర్చి బలహీనపరచు భావన తలెత్తుతుంది, దీని ఫలితంగా సకల సంస్కృతులు సరైన విధంగా పనిచేయకపోవడమనేదంతా సంభవిస్తుంది.

— డా. మ్యాట్ ఫ్రీడెమాన్

సర్వశక్తిమంతుడైన తండ్రి యొక్క నామము, మూర్తిమత్వము మరియు పితృత్వము మొదలగు విషయాలను మనము పరిశీలనగా పరిశోధించాము, గనుక ఇప్పుడు ఆయన తన చిత్త ప్రకారము చేయుటకు ఆయనకు గల అపరిమితమైన శక్తి యొక్క ఆచూకీ వెలికి తీద్దాము.

## శక్తి

అపొస్తలుల విశ్వాస ప్రమాణంలోని విశ్వాస విషయిక తొలి సూత్రమును మరొక పర్యాయం గమనించండి. అది చెబుతుంది:

పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవునినేను నమ్ముచున్నాను.

తండ్రియైన దేవుడు సర్వశక్తిగలవాడైయున్నాడని అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెప్పుచున్నప్పుడు, ఆయన అపరిమితమైన, అసమానమైన శక్తి కలిగియున్నాడని దాని భావమైయున్నది. సాంప్రదాయికమైన దేవశాస్త్ర పదముల ప్రకారం, దేవుని యొక్క సర్వశక్తి ఆయన యొక్క సర్వశక్తిమత్వముగా సూచింపబడుతుంది, ఇది "సర్వ" అని అర్థమిచ్చు మూలపదము ఒమ్ని, మరియు "శక్తి" అని అర్థమిచ్చు "పొటెన్సి" నుంచి సంగ్రహింపబడింది.

తండ్రి యొక్క శక్తి అపరిమితమైనది ఎందుకంటే తనకిష్టమైన దానిని చేయడానికి ఆయన బలము మరియు సామర్థ్యముగలవాడైయున్నాడు. ఆయన శక్తి అసమానమైనది ఎందుకనగా ఆయన మాత్రమే ఈ విధమైన శక్తిగలవాడైయున్నాడు.

మనము ఇంతకు మునుపే పేర్కొన్న ప్రకారం తండ్రికి గల శక్తి యొక్క రెండు కోణాలను గూర్చి మనము ఆలోచన చేద్దాము: అది అపరిమితమైనదనే వాస్తవము, మరియు అది అసమానమైనదనే వాస్తవము. ఆయన శక్తి యొక్క అపరిమితమైన స్వభావంతో ఆరంభం చేద్దాము.

### అపరిమితము

తండ్రి తనకిష్టమైన దేనినైనను చేయడానికి శక్తి కలిగియున్నాడని లేఖనములు వర్ణిస్తున్నాయి. ఇంకా, అపరిమితమైన ఈ శక్తిని అవి నానా విధములుగా ప్రదర్శిస్తున్నాయి. ఆయన ఈ విశాల విశ్వమంతటిని సృజించడానికిని, దానిని నాశనము చేయడానికిని శక్తిగలవాడైయున్నాడని అవి చెప్పుతున్నాయి. వాతావరణమును అదుపుచేయడానికి, యుద్ధములో తన శత్రువుల నోడించడానికి, మానవ ప్రభుత్వాలను పరిపాలించుటకు మరియు అదుపుచేయుటకు, శక్తిమంతమైన అద్భుతకార్యములు చేయడానికి, మరియు తన ప్రజలను రక్షించడానికి ఆయన శక్తిగలవాడైయున్నాడని

అవి సెలవిస్తున్నాయి. యిర్మీయా 10:10-16లో ప్రవక్తయైన యిర్మీయా ప్రభువును వర్ణించిన విధానాన్ని గమనించండి:

> యెహోవాయే నిజమైన దేవుడు; ఆయనే జీవముగల దేవుడు, సదాకాలము ఆయనే రాజు. ఆయన ఉగ్రతకు, భూమి కంపించును; జనములు ఆయన కోపమును సహింపలేవు . . . ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను; తన జ్ఞానముచేత ప్రపంచమును స్థాపించెను, తన ప్రజ్ఞచేత ఆకాశమును విశాలపరచెను. ఆయన ఆజ్ఞ నియ్యగా, జలరాసులు ఆకాశమండలములో పుట్టును; భూమ్యంత భాగములలో నుండి ఆయన ఆవిరి ఎక్కజేయును. వర్షము కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును, తన ధనాగారములలోనుండి గాలిని రావించును . . . ఆయన సమస్తమును నిర్మించువాడు, ఇశ్రాయేలు ఆయనకు స్వాస్థ్యముగానున్న గోత్రము; సైన్యములకధిపతియగు యెహోవాయని ఆయనకు పేరు (యిర్మీయా 10:10-16).

ఎట్టకేలకు లోకములో సృజింపబడిన ప్రతి విషయాన్ని అదుపుచేసేవాడు దేవుడే. ఆయన తనకు సంతోషమునిచ్చు దేనినైనను చేయడానికి శక్తిమంతుడైయున్నాడు. యెషయా 46:10-11లో ప్రభువు తన శక్తిని తానే ఈ క్రింది విధంగా క్రోడీకరించాడు:

> నా ఆలోచన నిలుచును, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెదను . . . నేను చెప్పియున్నాను, దాని నెరవేర్చెదను; ఉద్దేశించియున్నాను, సఫలపరచెదను (యెషయా 46:10-11).

> ఈ విశాల విశ్వం అదుపుతప్పి గిరగిర తిరుగుతున్నట్టుగా అనిపించినప్పుడు, అస్తవ్యస్తమయ్యే పరిస్థితిలోనికి అది కూలిపోతున్నదనే అనుభూతి కలిగినప్పుడు, అది అలా గుర్తుచేయడానికి దేవుని సర్వశక్తిమత్వ్వము విశ్వాసులమైన మనకు ఒక చక్కని జ్ఞాపికయైయున్నది. ఆయన శక్తికి అతీతమైన మరొక మూలముచేతనైనను లేదా శక్తిచేతనైనను దేవుడు నిర్బంధింపబడజాలడు. ఈ లోకం, అది నీకు మరో విధంగా ఎలా అగుపించినా, అది అదుపుతప్పి గిరగిర తిరగడం లేదు, దేవుడు సార్వభౌముడైయున్నాడు, ఆయన వశపరచుకొనబడలేడనే ఆత్మస్థైర్యమును మనము కలిగియుండవచ్చు, మరియు పరిమితమైన మన దృష్టికోణమునకు దిగ్భ్రాంతిని కలిగించుచున్నట్టు అగుపించు సమయాలలో లేదా సందర్భాలలో మనము విశ్వాసంతో ముందుకు వెళ్లడానికి అది మనకు బలమునిస్తుంది. దేవునికి కనబడేదంతా మానవులమైన మన కంటికి కనబడనప్పుడు, దేవుడు తన ఆధీనమును లేక శక్తిని తన చిత్తమునకు విరోధంగా మెలిపెట్టలేదని తెలిసియుండుట చాలా శ్రేయస్కరము. నాకు ఎటువంటి పరిస్థితి ఎదురైనా, నా జీవితంలో ఏది జరిగినా, అదంతా దేవుని ప్రేమగల హస్తము యొక్క అధికారము చొప్పుననే జరుగుతున్నది. నాకెదురయ్యే పరిస్థితులను నేను వివరించలేనప్పుడు

సహితం, నన్ను ఆదుకొను దేవుడే ఈ పరిస్థితులలో నాతో కూడా ఉన్నాడనే ఆత్మవిశ్వాసంగలవాడనై యుండగలను.

— డా. రాబర్ట్ జి. లిస్టర్

బైబిలుయందంతటను, దేవుడు తన ప్రజలను విమోచించు విషయాలు ఆయన శక్తిని ఆదర్శవంతంగా ప్రదర్శిస్తున్నాయని లేఖనములు సామాన్యంగా సూచిస్తాయి. పాత నిబంధనలో, ఇశ్రాయేలీయులు నిర్గమించుచున్నప్పుడు, సంకటములతో ఐగుప్తీయులను మొత్తుట ద్వారా, బానిసత్వము నుంచి వారిని విడిపించుట ద్వారా, అరణ్యములో నలుబది సంవత్సరముల కాలము వారికి ఆహారమిచ్చుచు వారిని ఆదుకొనడం ద్వారా, ఆయన వారికి వాగ్దానము చేసిన దేశం విషయంలో విజయాన్ని అనుగ్రహించడం ద్వారా, ఆయన తన శక్తిమత్వమును నిరూపించుకున్నాడని మనము తరచుగా చదువుతాము. ప్రాచీన ఇశ్రాయేలీయుల మనస్సుల్లో, వారెరిగియుండిన దేవుని విమోచనా శక్తికి, నిర్గమము అతి గొప్ప మాదిరియైయుండినది.

ఇశ్రాయేలీయుల నిర్గమములో ప్రదర్శింపబడినట్టుగా, దేవుని శక్తికి సంబంధించిన రిఫరెన్సులు, నిర్గమ 14:31; సంఖ్యా 14:13; మరియు ద్వితీ. 9:26-29 వంటి వాక్యభాగాలలో, ధర్మశాస్త్ర గ్రంథముల యందంతటను మనకు లభ్యమవుతాయి. ఇట్టి ప్రధానాంశమును మనము పాత నిబంధనలోని ప్రతి ఇతర భాగంలో కూడా చూడవచ్చు. చరిత్ర గ్రంథాలలో – 2 రాజులు 17:36; కావ్య గ్రంథాలలో – కీర్తనలు 66:3-6; మరియు ప్రవక్తల గ్రంథాలలో – యెషయా 63:12లో ఈ విషయాన్ని మనము చూడగలము.

ప్రాచీన ఇశ్రాయేలీయులు, కృప చేత దేవుని యందలి విశ్వాసము ద్వారా వారు పొందిన ఆత్మసంబంధమైన విమోచన యొక్క మిన్నయైనదైయుండిన గొప్పతనమును నిర్లక్ష్యం చేసారని లేదు. “విశ్వాసము ద్వారా నేను దేవుని శక్తిని నమ్ముతున్నాను” అని పలకడం వారికి సంపూర్ణంగా సక్రమమైనదై యుండినది. కాని “ఆయన ఒక్కడే మా జనాంగమంతటిని బానిసత్వము నుంచి విడిపించుట ద్వారా దేవుడు తన శక్తిని నిరూపించుకున్నాడు” అని చెప్పుటకు అనేక మంది పాత నిబంధన రచయితలు బలపరచబడ్డారు. మరియు ఇది ఆశ్చర్యము కలిగించకూడదు. ఎందుకంటే, నిర్గమములో దేవుని శక్తిని నిరూపించిన బాహ్య ప్రదర్శనలు, అవిశ్వాసులైయుండిన ఐగుప్తీయులు సహితం ఒప్పింపబడునంతగా తిరుగులేనివై యుండినవి.

దేవుని అపరిమితమైన శక్తిని గూర్చిన ఇట్టి అవగాహనతో, ఆయన అపరిమితమైన శక్తిగలవాడైనప్పటికిని, దేవుడు చేయజాలని లేక దేవుడు చేయని కొన్ని విషయాలున్నాయని మనము చెప్పుకొనవలసియున్నది. నిర్దిష్టంగా, ఆయన చేయు ప్రతి విషయాన్ని తండ్రి స్వభావం శాసిస్తుంది. తత్ఫలితంగా, ఆయన స్వభావానికి ప్రతికూలంగా నుండు దేనినైనను ఆయన ఎన్నడైనను చేయడు.

“స్వభావం” అనేది అవశ్యకమైన మరియు వ్యక్తిగతమైన గుణగుణములు చేరియున్న ఒక విస్తృతమైన పదమైయున్నది. దీనిని మనము, ఒకని ప్రాథమిక గుణశీలము; లేక ఒకని అస్థిత్వములోని ప్రధాన కోణములు అని నిర్వచించవచ్చు. తండ్రి విషయమైతే, ఆయన స్వభావంలో ఆయన యొక్క అస్థిత్వము మరియు గుణశీలము మాత్రమే కాదు, కాని త్రిత్వములోని ఇతర సభ్యులతో ఆయన కలిగియున్న సంబంధములు సహితం కలిసియున్నవి. తండ్రి స్వభావం నిరపేక్షంగా భిన్నావస్థలలో మారనిది మరియు మార్చడానికి వీలుపడనిదైయున్నది, గనుక ఆయన తన శక్తిని ఎల్లవేళలందు ఒకే

విధానంలో ప్రయోగించునట్లు అది ఆయనను నడిపిస్తుంది. మార్చడానికి వీలుపడని దేవుని స్వభావమునకుగల ధర్మమును యాకోబు 1:17 ఈ విధంగా తెలియజేస్తుంది:

> జ్యోతిర్మయుడగు తండ్రి . . . ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు (యాకోబు 1:17).

తండ్రి స్వభావము, తన స్వభావమునకు అనుగుణ్యమైన పనులు చేయడానికిగల ఆయన సామర్థ్యమును పరిమితం చేయదు. కాని ఆయన తన సర్వశక్తిమత్వమును తన గుణలక్షణములతో పొంతనగలపైయుండు విధానములలో మాత్రమే ప్రయోగించునని అది హామీ ఇస్తుంది. ఉదాహరణకు ఆయన నిత్యుడైయుండుటకు ఎన్నడును మానుకొనడు. కుమారుడు మరియు పరిశుద్ధాత్మపై ఆయనకు గల అధికారమును ఆయన ఎన్నడును ఉపసంహరించుకొనడు. పాపిష్టియైన దేనినైనను ఆయన ఎన్నడైనను చేయడు. ఆయన తన వాగ్దానములను ఎల్లప్పుడు నెరవేరుస్తాడు.

> దేవుడు తన పనులను నిన్నటి దినాన ఎలా చేసాడో, నేడు సహితం అదే విధంగా చేయడానికి గుర్తింపబడుట ఆధునిక విజ్ఞానశాస్త్ర సంబంధ కారణాంశములలో ఒకటనేది నాకు ఎంతో ఆసక్తికరమైన విషయమైయున్నది. ఈ లోకంలోని సర్వాత్మవాదం – దేవుళ్లు అనేక మంది ఉన్నారు, వారంతా ఈ లోకంలోని పంచభూతాలలో నివసిస్తున్నారనే నమ్మకం – ప్రబలియున్న ప్రతి చోట దేవుడు ఏ సమయంలో ఏంచేస్తాడో, ఎలా మారిపోతాడో బొత్తిగా చెప్పరానివాడై యున్నాడని నమ్ముతుంది. ఈ ప్రకారం, దేవుడు ఏ సమయంలో ఏం చేస్తాడో, ఎలా మారిపోతాడో చెప్పరానివాడైయున్నట్లయితే, నీవు ఈ లోకాన్ని అధ్యయనం చేయజాలవు ఎందుకనగా అది ఈ రోజు ఎలా ప్రవర్తిస్తుందో, రేపు ఎలా మారిపోతుందో నీకు తెలియదు. కాని దేవుడు మారనివాడైయున్నట్లయితే, వాస్తవంగా నీవు బయటికి వచ్చి ఈ విశాల విశ్వాన్ని అధ్యయనం చేయవచ్చు మరియు దేవుడు దీనిని ఎలా సృష్టించాడు, ఇది ఎలా నిర్వహింపబడుతుందో గ్రహించవచ్చు. కాబట్టి దేవుని మారనితనములో గల ఈ నమ్మకమే ఆధునిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధిచెందడానికి దోహదపడుతుంది. అవును, ఆధునిక విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదపడిన అదే రీతిగా, అనిశ్చితమైన పరిస్థితులలో అది క్రైస్తవునికి అభయమును కలుగజేస్తుంది, ఆదరణనిస్తుంది, మరియు సమాధానమును సమకూర్చుతుంది, ఎందుకనగా ఇదంతా ఎలా సంభవిస్తుందోనని మనము లెక్కలు వేసి చూసుకోనవసరం లేదు. రేపేమి సంభవిస్తుందో మనకు తెలిసియుండాల్సిన అవసరం లేదు. మనకు ఎదురయ్యే ఏ సవాలునైనను మరియు ప్రతి సవాలును ఎదుర్కోడానికి మన దేవుడు పూర్తిగా చాలినవాడైయున్నాడు. మరియు ముందుగానే చెప్పుకొనబడు విధంగా –ఆయన ఆధారపడదగినవాడని, విశ్వసనీయమైనవాడని, చపలచిత్తుడుకాడని, దినదినము మారడని, మన ప్రతి పరిస్థితిని చక్కబరచగల సమస్త శక్తిని కలిగియున్నాడని ఆయన దావీదు,

అబ్రాహాము, ఆదాము, యేసు, మరియు పౌలునకు వాగ్దానము చేసినట్లుగా – ఆయన అట్టి పరిస్థితులను పరిష్కరించునని మనము తెలిసికొనియుంటే చాలు.

— డా. జే. లిగోన్ డంకన్ III

తండ్రి యొక్క శక్తిమత్వమునకు గల అపరిమితమైన స్వభావమును గూర్చి మనము చర్చించాము గనుక, దేవుడొక్కడే సర్వశక్తిమంతుడని గుర్తిస్తూ, ఇప్పుడు ఆయన యొక్క అసమానమైన లక్షణములను చర్చిద్దాము.

## అసమానుడు

యెషయా 14:24-27లో దేవుని అసమానమైన శక్తి ఎలా వర్ణింపబడిందో గమనించండి:

> సైన్యములకధిపతియగు యెహోవా ప్రమాణ పూర్వకముగా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, "నేను ఉద్దేశించినట్లు నిశ్చయముగా జరుగును నేను యోచించినట్లు స్థిరపడును. నా దేశములో అష్షూరును సంహరించెదను; నా పర్వతములమీద వాని నలుగద్రొక్కెదను. వాని కాడి నా జనుల మీద నుండి తొలగిపోవును, వాని భారము వారి భుజము మీద నుండి తొలగింపబడును." సర్వలోకమును గూర్చి నేను చేసిన ఆలోచన ఇదే; జనములందరి మీద చాపబడిన బాహువు ఇదే. సైన్యములకధిపతియగు యెహోవా దాని నియమించియున్నాడు, రద్దుపరచగలవాడెవడు? బాహువు చాచినవాడు ఆయనే, దాని త్రిప్పగలవాడెవడు? (యెషయా 14:24-27).

ఈ వాక్యాభాగంలో, దేవుని అపరిమితమైన శక్తిని గూర్చిన వర్ణన తదనంతరము ఆయన ఒక్కడే సర్వశక్తిమత్వముగలవాడైయున్నాడనే ధృవీకరణముండుట గమనింపదగినది. ఆయనను రద్దుపరచగలవాడెవడును లేడు, ఆయన చాచిన బాహువును త్రిప్పగలవాడెవడును లేడు.

తండ్రి యొక్క శక్తి సాటిలేనిదనే వాస్తవము, నిజమైన దేవుడు ఒక్కడే అనే వాస్తవంలో నుంచి సహజంగానే వెలిసి వస్తుంది. నిశ్చయంగా అనంతమైన శక్తిగలవాడు మరొకడు ఉంటే, ఏకైక దేవునిగా దేవుని యొక్క ఉనికికి ఒక సవాల్ ఎదురవుతుంది. నిశ్చయంగా, అనంతమైన శక్తిగలవాడు దైవికమైనవాడై యుంటాడు, లేదా తన సొంత శక్తినిబట్టి తనను తాను దైవికమైనవానిగా చేసుకుంటాడు.

దేవుడు అది వరకే చేసిన అవే శక్తిమంతమైన కార్యములను, ఉదాహరణకు సృష్టిజాలమును సృష్టించుట, ఆజ్ఞాపించుట మరియు దైవికంగా ఆధీనంలో ఉంచుకొనుట వంటి కార్యములను మొదట యోబు చేయగలిగినట్లయితే, యోబు తనను తాను సమర్థించుకొనగలుగునని ఆయన సెలవిచ్చినప్పుడు, యోబు 38వ అధ్యాయంలో, దేవుడు యోబుకు అతిముఖ్యంగా తెలియజెప్పిన విషయం ఇదే.

కాని దేవుడు మాత్రమే నిజముగా దైవికమైనవాడనేది వాస్తవికమైన విషయమైయున్నది. కాబట్టి దేవుడు మాత్రమే అపరిమితమైన శక్తిని కలిగియున్నాడు.

విచారకరముగా, దేవుడు సర్వశక్తిమంతుడైయున్నాడనే విషయాన్ని ఈ రోజుల్లో అనేకమంది సదాశయంగల క్రైస్తవులు అంగీకరించరు. దేవుడు తన సృష్టితో ఆయన చేయగలిగినదంతా తానే చేస్తున్నాడని బోధించడానికి వారు లేఖనాలను అపార్థం చేసుకుంటారు. కాని దేవుని సర్వశక్తిమత్వము లేఖనాలు బోధించు ఆశ్చర్యకరముగా ఒక ఆచరణాత్మకమైన అంశమైయున్నది. దేవుని ప్రజలు ఆపదలలో ఉన్నప్పుడు, వారు దేవుని సహాయం కోసం మొర్రపెడుతుంటారు ఎందుకనగా ఆపదలలో నుంచి కాపాడి సంరక్షించడానికి ఆయన సమర్థుడనే విషయం వారికి తెలియును. లోకమంతా దుష్టుని ఆధీనంలో ఉన్నట్టుగా అగుపించునప్పుడు, దేవుడు దుష్టున్ని సంపూర్ణంగా అదుపుచేయగల శక్తిగలవాడైయున్నాడనే ధృడనమ్మకంగలవారమై యుండవచ్చు. దేవుని సర్వశక్తిమత్వములో విశ్వాసం లేనట్లయితే, దేవుడు తన శత్రువులను ఓడిస్తాడు, ఆయన బిడ్డలు ఆయన వాగ్దానం చేసిన శాశ్వత దీవెనలు పొందుదురనే నమ్మికగలవారమై యుండుటకు మనము ఆధారం లేనివారమవుతాము.

సర్వశక్తిగల తండ్రి అనే పదజాలంలోనికి దొర్లింపబడిన సంపన్నమైన దేవశాస్త్రమంతటిని గూర్చిన తలంపు మనలను ఆశ్చర్యంతో ముంచెత్తుతుంది. మనలను ప్రేమిస్తూ మనలను గూర్చి అత్యంతాశ్చర్యమును కలుగజేయు విధాలుగా చింతించుచుండు శక్తిమంతుడైన, వ్యక్తిగతమైన, కాపాడి సంరక్షిస్తూ పోషించువాడైన దేవుని మనము సేవిస్తున్నాము. మనము ఆయన కాపుదల ఎన్నడును విఫలం కాదనే సంపూర్ణ అభయంగలవారమై యుండవచ్చు ఎందుకనగా ఆయన తానే ఎన్నడును మాట తప్పడని మనమెరుగుదుము. ఆయన ఎల్లప్పుడు మన సృష్టికర్త, రాజు మరియు కుటుంబమునకు శిరస్సైయుండును. ఆయన అపరిమితమైన, అసమానమైన శక్తిని ఎల్లప్పుడు కలిగియుండును. ఆయన ఎన్నటికిని మారడు. మనలను రక్షించడానికి ఆయన ఎల్లప్పుడు మనకు అందుబాటులో ఉంటాడు, మరియు ఆయన నిత్యుడైయున్నట్టుగానే ఆయన అనుగ్రహించు రక్షణ సహితం నిత్యమైనదైయున్నది.

ఇంతవరకు ఈ పాఠంలో మనము త్రిత్వమైయున్న దేవుని స్వభావమును, మరియు సర్వశక్తిగల తండ్రియని పిలువబడు దైవికమైన మూర్తిమత్వము యొక్క గుణగుణములను అన్వేషించాము. ఇప్పుడు, మనము మూడవ శీర్షికను చూద్దాము: పరలోక భూలోకముల సృష్టికర్తగా తండ్రి యొక్క పాత్ర.

## సృష్టికర్త

పరలోక భూలోకముల సృష్టికర్తయైన తండ్రిని గూర్చిన మన చర్చ, దాని దృష్టిని సృజనాత్మకమైన ఆయన కార్యమునకు సంబంధించిన మూడు కోణాలపై కేంద్రీకరిస్తుంది. మొదటిది, తండ్రి చేసిన సృష్టి కార్యము. రెండవది, సృష్టి యొక్క మంచితనము. మూడవది, సృష్టిపై తండ్రికి గల అధికారం. తండ్రి చేసిన సృష్టి కార్యముతో మన చర్చను ప్రారంభిద్దాం.

### సృష్టి కార్యము

అపొస్తలుల విశ్వాస ప్రమాణము సృష్టికార్యమును నిర్దిష్టంగా తండ్రికి ఆరోపిస్తుంది. దానిలోని తొలి విశ్వాస విషయిక సూత్రము చెప్పుచున్న సంగతిని మీరు జ్ఞాపకమునకు తెచ్చుకొనగలరు:

**పరలోక భూలోకముల సృష్టికర్తయగు తండ్రియైన దేవునినేను నమ్ముచున్నాను.**

తండ్రి చేయుచున్నాడని లేఖనములలో చెప్పబడిన విషయాలన్నిటిలో, ఇది సమస్త క్రైస్తవులు ధృవపరచుకొనవలెనని చరిత్ర ప్రసిద్ధమైన క్రైస్తవ్యము పట్టుబట్టిన ఒక కార్యమైయున్నది.

దేవుడు ఈ విశాల విశ్వమంతటిని సృష్టించాడు మరియు ఆదుకుంటున్నాడనే ఆలోచన దాదాపుగా క్రైస్తవులందరికి సుపరిచితమే, ఎందుకనగా ముఖ్యంగా లేఖనములు ఈ విషయాన్ని తరచుగా సూచిస్తున్నాయి. వాస్తవానికి, మనము మన బైబిలు గ్రంథములోని మొదటి పుట తెరచి చదవడం మొదలుపెట్టినట్లయితే, దేవుడు ఈ భూమ్యాకాశములకు సృష్టికర్తయైయున్నాడని తెలుసుకుంటాము. ఆది. 1:1లో ఇలా వ్రాయబడియున్నది:

> ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను (ఆది. 1:1).

ప్రవేశిక పలుకులుగల ఈ వచనము తరువాత, దేవుడు విశ్వమంతటిని ఆరు దినముల వ్యవధిలో సృజించాడనియు, దానికి ఆజ్ఞాపించాడనియు మిగిలిన ఆదికాండము మొదటి అధ్యాయం వివరిస్తుంది.

సంఘ చరిత్రయందంతటను, ఆదికాండము మొదటి అధ్యాయంలో గల సృష్టి ఉదంతము యొక్క అర్థవివరణను గూర్చి నానావిధములైన సిద్ధాంతములుండినవి. ఈ విశ్వమంతటిని దేవుడు “శూన్యము నుంచి” సృజించాడని దాదాపుగా దేవశాస్త్ర పండితులందరు అంగీకరించారు. అనగా, దేవుడు భూమ్యాకాశములను సృజింపక మునుపు, దేవుడు తానొక్కడే తప్ప అంతా శూన్యమే అని చెప్పుకొనవచ్చు. దేవుడు దానిలో నుంచి తీసి సృష్టించాడని చెప్పడానికి అంతకు పూర్వమే ఉండిన పదార్థమంటూ ఏదీ లేదు. దేవుడు సమయమును మరియు రోదసిని సహితం సృజించాడని అనేకులు సూచిస్తుంటారు.

కాని తండ్రి ఈ విశ్వమంతటిని సృజించిన ఖచ్చితమైన తీరు, ముఖ్యంగా ఆరు దినముల సృష్టి లక్షణమును గూర్చి దేవశాస్త్ర పండితులు తరచుగా విభేదించారు. దినములనేవి, బహుశా క్షణ కాలంలో సంభవించిన సృష్టి యొక్క రూపకాలంకారం ప్రతినిధులైయున్నవని అనేక సంఘ పితామహులు, ఉదాహరణకు క్లెమెంతు, ఓరిగాన్ మరియు అగస్టీను, నమ్మారు. ఇతరులు, ఉదాహరణకు ఐరేనియస్ మరియు తెర్తుల్లు, దినమును మామూలు 24 గంటల సమయంగా పరిగణించారు. అటు తరువాత, ఈ విశ్వం చాలా పురాతనమైనదని విజ్ఞానశాస్త్రం సూచించడానికి మొదలుపెట్టారు. దినమనేది మామూలు 24 గంటల కాలమే, కాని దేవుడు సృష్టించుచుండిన ఒక్కొక్క దినమునకు మధ్య సుదీర్ఘంగా పొడిగింపబడిన కాలవ్యవధులుండినవని కొందరు సూచించారు. దినములు, యుగములకు లేక విశిష్ట శకములకు ప్రతినిధులైయుండిన రూపకాలంకారములని ఇతరులు అర్థవివరణ నిచ్చారు.

> నిశ్చయంగా ఆదికాండము మొదటి అధ్యాయంలోని సృష్టి దినములను గూర్చిన సమస్య, అనేక తర్కములకు మూలకారణంగా ఉద్రిక్తమైన విషయమైయున్నది. ఇది ఎటువంటి సాహిత్యమైయున్నదనేది ఒక సమస్యయైయున్నదని నేననుకుంటున్నాను. ఈ సాహిత్యం సౌందర్య పిపాసకు విందుచేసే, ఇంద్రియాలను ఆకర్షించే వాస్తవాలను చూపించడానికి రూపకల్పన చేయబడినదైయున్నదా, లేక ఆత్మ సంబంధమైన వాస్తవమును బయలుపర్చడానికి ఉద్దేశించబడిందా? ఈ

> రెండింటిని మనము వేరువేరుగా చీల్చకూడదు, చీల్చ వద్దు. ఈ సకల సృష్టికి దేవుడు సృష్టికర్తయైయున్నాడు గనుక ఈ రెండు విషయాలు ఒకదానితో మరొకటి పొంతనగా పొసగవలెను. కాని మనము ఆదికాండము మొదటి అధ్యాయమును విజ్ఞానశాస్త్రమునకు సంబంధించిన గ్రంథ పాఠంగా చదివినట్లయితే, దానిని సృష్టి యొక్క అర్థం మరియు స్వభావమును గూర్చిన చర్చగా చదివిన దాని కంటె భిన్నమైన అర్థవివరణకు మనలను నడిపిస్తుంది.
>
> — డా. జాన్ ఆస్వాల్ట్

దేవుడు, దేవుడు మాత్రమే, తండ్రి మూర్తిమత్వము చేత నడిపింపబడి, ఈ విశాల విశ్వమంతటిని, ఆత్మసంబంధమైన మరియు భౌతికమైన ప్రదేశాలతో సహా, వాటి సమస్త మూలాధార పదార్థములు మరియు ప్రాణులతో సహా, సృజించాడు మరియు ఆదుకుంటున్నాడని విశ్వాసులు అంగీకరించవలెనను విషయం, ఆది సంఘమునకు మరియు వారు అపొస్తలుల విశ్వాస ప్రమాణమును ఉపయోగించుచుండిన విధానానికి, అత్యంత ప్రాముఖ్యమైనదై యుండినట్టు అగుపిస్తుంది.

లేవీయులు నెహెమ్యా 9:6లో నొక్కివక్కాణించిన ఆ అభిప్రాయం ఇదే. ఆ మాటలేంటో మీరే వినండి:

> నీవే, అద్వితీయుడవైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది (నెహెమ్యా 9:6).

మనమిచ్చట చదివిన విధంగా, దేవుడు మాత్రమే ఈ విశ్వమంతటిని సృజించాడు. దేవుడు మాత్రమే ఉనికి కలిగియున్న సమస్తమునకు ఊపిరినిచ్చుచున్నాడు, సృష్టింపబడిన విశ్వమంతటిని ఆదుకుంటున్నాడు.

భూమ్యాకాశములను సృజించుటలోను వాటిని ఆదుకొనుటలోను తండ్రి ప్రధాన పాత్ర పోషించినప్పటికిని, ఈ చర్యలలో త్రిత్వంలోని ముగ్గురు పురుషమూర్తులు నానావిధాలుగా పాలుపంచుకున్నారని సూచింపవలసిన అవసరత ఎంతైనా ఉన్నది. ఉదాహరణకు, ఈ సృష్టిని సృజించడానికి కుమారుడు తండ్రి ఉపయోగించిన సాధనమైయుండెను, మరియు దానిని ఆదుకొను విషయంలో తండ్రి యింకను కుమారునినే ఉపయోగించుకుంటున్నాడు.

సృష్టి కార్యమును పౌలు 1 కొరింథీ. 8:6లో వర్ణించిన విధానాన్ని గమనించండి:

> . . .మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయనద్వారా కలిగినవారము (1 కొరింథీ. 8:6).

ఇచ్చట, సృష్టికి మూలాధారము తండ్రియని పౌలు వివరిస్తున్నాడు. సృష్టి ఆయన నుండి కలుగుతుంది. కాని అది కుమారుని ద్వారా కలుగుతుంది. మనము జీవించుచున్నాము ఎందుకనగా తండ్రి మన జీవితములను ఆయన కుమారుని ద్వారా ఆదుకుంటున్నాడు.

సృష్టి కార్యములో గల పరిశుద్ధాత్మ ఐక్యమును గూర్చి లేఖనములు అంత స్పష్టంగా పేర్కొనడంలేదు. ప్రాథమికంగా అది దేవుని ఆత్మ కార్యమును సూచించు పాత నిబంధన వాక్యభాగాలలో పరోక్షంగా భావింపబడియున్నది. పాత నిబంధన రోజులలో, దేవుని విలక్షణమైన పురుషమూర్తిగా పరిశుద్ధాత్మ యింకను స్పష్టంగా బయలుపరచబడలేదు. అట్లయినను, అప్పటికే ఆయన లోకంలో దేవుని చిత్తమును నెరవేర్చుచు చురుకుగా కార్యశీలుడైయుండెనని క్రొత్త నిబంధన బోధిస్తుంది. పరిశుద్ధాత్మ, పాత నిబంధన గ్రంథకర్తలను ప్రేరేపించుటను గూర్చి చెప్పుతున్న మార్కు 12:36, పాత నిబంధన కాలములో సహితం ప్రవచనమునకు మరియు ఆత్మ సంబంధమైన వరములకు పరిశుద్ధాత్మ మూలాధారమై యుండెనని పేతురు బోధించిన అపొ. 2:2-17 వంటి వాక్యభాగాలలో ఈ విషయాన్ని మనము చూడగలము.

కాబట్టి, దేవుని ఆత్మను గూర్చిన విషయములను మనము పాత నిబంధనలో చదువునప్పుడు, అవి పరిశుద్ధాత్మకు ముందుఛాయగా ఉంటున్నవని భావించడం సహేతుకమవుతుంది, అప్పుడది పరిశుద్ధాత్మ ఒక విలక్షణమైన దైవిక పురుషమూర్తియైయున్నాడని మరింత స్పష్టమైన వెల్లడింపు అవుతుంది. ఉదాహరణకు, ఆది. 1:2-3లో మనము ఈ క్రింది ఉదంతమును చదువుదుము:

> భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను, చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను, దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను (ఆది. 1:2-3).

"దేవుని ఆత్మ" అనే పదములు అక్షరాలా ముగ్గురు పురుషమూర్తులైయున్న దేవునిని సూచిస్తున్నాయి. కాని క్రొత్త నిబంధన దృష్టికోణం ప్రకారం, పురుషమూర్తియైన పరిశుద్ధాత్మ యొక్క కార్యశీలతపై గల ఉద్ఘాటనను మనము వాటిలో చూడగలము.

సృష్టికార్యములో సృష్టికర్తగా తండ్రి వహించిన పాత్రను చూచిన మీదట, ఇప్పుడు తండ్రి సృజించిన అదే సృష్టి యొక్క మంచితనమును చూద్దాము.

## సృష్టి యొక్క మంచితనము

భౌతికమైన విశ్వము నీతినియమాలతో సంబంధం లేనిదైయున్నదని, అటు మంచిదీ కాదు, ఇటు చెడుదీ కాదని అనేక మతములు మరియు తత్త్వశాస్త్రములు బోధిస్తాయి. వాస్తవంగా, లోకం చెడ్డదని ఇతరులు చెప్పుచుందురు. ఉదాహరణకు, భౌతికమైన విశ్వం అవినీతిమయమై యుండినదనియు, గనుక మనుష్యులు నిజముగా రక్షింపబడినవారై యుండుటకు వారు తమ శరీరములలో బంధింపబడియుండుట నుంచి తప్పించుకొనవలసి యుండిందని ఆది సంఘం ఎదుర్కొన్న అన్యమతారాధికులకు సంబంధించిన అనేక తత్త్వశాస్త్రములు ఉపదేశించాయి. భూమ్యాకాశములను దేవుడు సృజించాడని అపొస్తలుల విశ్వాస ప్రమాణము నొక్కివక్కాణించడానికి, లోకమును గూర్చిన

వ్యతిరేకార్థకమైన ఈ దృక్పథము ఒక హేతువైయుండినది. బైబిలు ప్రకారం, ఈ విశాల విశ్వం దేవుని మంచి సృష్టియైయున్నది మరియు అది ఆయన మంచి గుణశీలమును ప్రతిబింబిస్తుంది.

ఆది. 1:4, 10, 12, 18, 21, 25 మరియు 31లో – ఏడు పర్యాయాలు – సృష్టి యొక్క మంచితనము మనకు జ్ఞాపకము చేయబడుతుంది. వీటిలోని చివరి రిఫరెన్సులో, సృష్టి యావత్తు కేవలము "మంచిది" మాత్రమే కాదు కాని అది "చాలా మంచిదిగా నుండెను" అని లేఖనము గ్రంథస్థం చేస్తుంది. ఆది. 1:31లో మోషే ఇలా రాస్తున్నాడు:

> దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు, అది చాలా మంచిదిగ నుండెను (ఆది. 1:31).

విచారకరముగా, దేవుడు లోకమును సృజించిన తరువాత, ఆదాము మరియు హవ్వ మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినడం ద్వారా దేవునికి విరోధంగా పాపము చేసారు. మానవాళి చేసిన పాపమునకు ఫలితంగా, దేవుడు సృష్టిజాలం మొత్తాన్ని శాపగ్రస్తం చేసాడు. ఆది. 3:17-19, దేవుడు ఆదామును శాపగ్రస్తం చేసిన విషయమును గూర్చి తెలియజెప్పుచున్న ఒక గ్రంథ పాఠమైయున్నది:

> . . . నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును, పొలములోని పంట తిందువు. నీవు . . . నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు (ఆది. 3:17-19).

ఆదాము చేసిన పాపమునుబట్టి, దేవుడు నేలను శపించాడు గనుక సేద్యము కష్టతరమయ్యింది, ఫలితంగా ఆదాము మరియు మిగిలిన మానవజాతి అంతయు వారి ఆహారం కొరకు కష్టించి పనిచేయడం తప్పలేదు. నేల శపింపబడుట సేద్యము వరకే పరిమితమైయుండలేదు. అది లోకమంతటిని సంబంధిత కోణాలన్నిటిపై దాని ప్రభావం చూపింది. ఈ సమస్యను గూర్చి పౌలు రోమా 8వ అధ్యాయంలో వర్ణిస్తూ, యేసు క్రీస్తు ద్వారా విశ్వాసులకు ప్రాప్తించు విమోచన ఎట్టకేలకు సృష్టి పునరుద్ధరణకు మార్గమును సరాళం చేస్తుందని ఆయన తర్కిస్తున్నాడు. రోమా 8:20-22లో పౌలు ఈ క్రింది విధంగా తర్కిస్తున్నాడు:

> ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణకలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరచినవాని మూలముగా వ్యర్థపరచబడెను. సృష్టి యావత్తు ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదనపడుచునున్నదని యెరుగుదుము (రోమా 8:20-22).

నేల శపింపబడినందు వలన దాని ప్రభావం సృష్టిలోని ప్రతి ప్రకృతి అంశముపై పడిందనేది పౌలు బోధయైయున్నది.

కాని దేవుని శాపముండినప్పటికిని, సృష్టి యిక మంచిది కాదని పొరపాటుగానైనా మనము తలంచకూడదు. అవును, మానవజాతి పాపములోనికి పతనమగుట వలన సృష్టి దెబ్బతిన్నది. కాని

సృష్టి యింకను దేవుడు సృజించిన లోకంగానే మిగిలియున్నది, గనుక అది యింకను మౌలికముగా మంచిదైయున్నది. నిరంతరము నిలిచియుండు వివాహ సక్రమము, మరియు సకల విధములైన భోజన పదార్థములను తినడానికి క్రైస్తవులకున్న స్వాతంత్ర్యమును గూర్చి ఆయన వ్రాయుచుండిన సందర్భములో, పౌలు ఈ విషయాన్ని స్పష్టంగా ప్రస్తావించాడు. 1 తిమోతి 4:4లో పౌలు మాటలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

> దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది (1 తిమోతి 4:4).

ఇచ్చట పౌలు చెప్పుతున్న విషయాన్ని గమనించండి. సృజింపబడిన ప్రతి వస్తువు మంచిదై "యుండెను" అని కాదు, కాని దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది/మంచిదై "యున్నది" అని చెప్పుచున్నాడు.

> భౌతికమైన లోకంలో మంచిదనే వాస్తవము – అది మంచిదై యుండినదని దేవుడు ఘోషించాడు – మన కొరకు అనేక అంతర్భావములు గలదైయున్నది. ఒక ప్రక్క మనము మన పరిసర ప్రాంతములను కాపాడవలసియున్నది. మనము ఈ సృష్టిని నిర్వహించు గృహనిర్వాహకులమైయున్నాము. మరొక ప్రక్క ఎట్టకేలకు ఈ సృష్టిని కాపాడి భద్రపరచేవాడు దేవుడే. ఆయన పునఃసృష్టించబోతున్నాడు; సృష్టి పునరుద్ధరణ జరుగబోతుంది, సృష్టి నాశనము కాదు. మనము నూతన ఆకాశము మరియు నూతన భూమిలో నివసింపబోతున్నాము. దేవుడు సృజించిన భౌతిక ప్రపంచం ఒక మంచి విషయమైయున్నది. మన భౌతిక శరీరములు – మన భౌతిక ఉనికి – మంచి విషయమైయున్నది.
>
> — డా. మార్క్ స్ట్రాస్

కాబట్టి, మనము వివాహం గూర్చి మాట్లాడినా లేదా ఆహారపదార్థములను గూర్చి మాట్లాడుకున్నా లేదా దేవుని చేత సృజింపబడిన ఇతరమైన ఏ వస్తువును గూర్చి చెప్పుకున్నా, మనము అది మంచిదైయున్నదనే ఆత్మవిశ్వాసం గలవారమై యుండవచ్చు ఎందుకనగా దానిని సృజించిన తండ్రి మంచివాడైయున్నాడు. అందుచేతనే రోమా. 1:19లో పౌలు, దేవుని మంచితనము యింకను ఆయన సృజించిన వాటి ద్వారా సమస్త మానవాళి కంటికి కనబడుచునే యున్నదని చెప్పగలిగాడు. అందుచేతనే ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవని కీర్తనలు 19 స్వాధికారంతో చెప్పగలుగుతుంది.

18వ శతాబ్దంలో ఆయన చేపట్టిన, ఏ సర్వే అఫ్ ది విస్డం అఫ్ గాడ్ ఇన్ ది క్రియేషన్, భాగం 3, అధ్యాయం 2 అనే రచనలో జాన్ వెస్లి సృష్టి యొక్క మంచితనమును వర్ణించాడు. ఆయన ఇలా వ్రాసాడు:

> ఈ విశాల విశ్వమంతయు ఒక పటమైయున్నది, దేవుని పరిపూర్ణతలు అందులో ప్రదర్శింపబడియున్నవి. అది ఆయన అస్తిత్వమును మాత్రమే కాదు, కాని ఆయన ఐక్యతను, ఆయన శక్తిని, ఆయన జ్ఞానమును, ఆయన స్వాతంత్ర్యమును, ఆయన మంచితనమును సహితం ప్రదర్శించుచున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సహజసిద్ధమైన దాని సొంత మంచితనము – మంచి దేవుని చేత సృజింపబడినందునుబట్టి అది కలిగియున్న మంచితనము – ద్వారా సృష్టి యావత్తు దేవుని మంచితనమును ప్రదర్శించుచున్నది.

> దేవుని సృష్టి ఆయన మంచితనమును ప్రతిబింబిస్తుంది. మొట్టమొదట, సృష్టి తనంతట తానే చెడ్డది కాదనియు, దేనిలోనైనను చెడు అనేది స్వభావసిద్ధంగా ఉనికికలిగి యుండదనియు మనకది తెలియజెప్పుతుంది. కాని దేవుడు ఈ లోకమును సృజించినప్పుడు, ఆయన దానిని చాలా మంచిదిగ సృష్టించాడనే విషయం కూడా అది మనకు తెలియజెప్పుతుంది. సృష్టిలో అందచందాలున్నాయని చెప్పుతుంది. అయితే మానవ పతనము యొక్క పర్యవసానంగా ఇప్పుడు ఆ అందచందాలన్నీ పాడుచేయబడ్డాయి. ముండ్ల తుప్పలు మరియు గచ్చపొదలు, మరియు మనిషి యొక్క నొసటి చెమట దేవుని సృష్టి యొక్క అసలు రూపాన్ని వికృతం చేసాయి, కాని మనము పునఃసృజింపబడు ప్రక్రియను, క్రైస్తవులమైన మనము మొదలుపెట్టాము, లేక మనలను పునఃసృష్టించు ప్రక్రియను దేవుడే మనలో మొదలుపెట్టాడు. మనము క్రీస్తునందు నూతన సృష్టియై యున్నాము మరియు సంగీతమును రచించినవాడు గానము చేస్తున్నట్టుగా, క్రీస్తును కలిగియుండని కన్నులు ఎన్నడును చూడని ఏదో ఒక విషయాన్ని క్రైస్తవులమైన మనము చూచుచున్నాము. సృష్టిని దేవుని చేతిపనిగా చూచుటకు మనము మొదలుపెట్టుచున్నాము. కాబట్టి క్రైస్తవులమైన మనము సృష్టిలోనే కళను, అందాన్ని, నిర్మాణాన్ని, పొందికను, సమన్వయమును చూస్తుంటాము. నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో దీని కొరకే మనము ఎదురుచూచుచున్నాము. అప్పుడు దేవుని సృష్టి యావత్తు పూర్తిగా నూతనమైనదిగా చేయబడుతుంది గనుక మనము ఆనందంగా అనుభవించాలని దేవుడు ఉద్దేశించిన విధంగా మనము సృష్టిని అనుభవించగలుగుదుము.
>
> — డా. డెరెక్ డబ్ల్యు. హెచ్. థామస్

సృష్టి కార్యము మరియు సృష్టి మంచితనమును గూర్చిన మన గ్రహింపును మనస్సులో ఉంచుకొని, ఇప్పుడు సృష్టికర్తగా తండ్రికి సృష్టిపైగల అధికారమును చర్చించుదాము.

## సృష్టిపై తండ్రి అధికారము

సృష్టికర్తగా తండ్రి కలిగియున్న అధికారమును గూర్చి మనము చెప్పుకొనగలవి అనేక విషయాలున్నాయి. కాని మనము అట్టి అధికారమునకు సంబంధించిన విశేషమైన మూడు మౌలిక గుణగుణాలపై మాత్రమే మన మనస్సులను లగ్నం చేద్దాము: ఆయన అధికారము నిరపేక్షమైనదై, మినహాయింపైనదై, మరియు సమగ్రమైనదైయున్నది. ఇప్పుడు వీటిలో ఒక్కొక్క దానిని మరింత వివరంగా చూద్దాము, సృష్టికర్తగా తండ్రి కలిగియున్న అధికారము యొక్క నిరపేక్షమైన స్వభావముతో మొదలుపెట్టుదాము.

## నిరపేక్షము

తండ్రి అధికారము నిరపేక్షమైనదైయున్నది అనగా, ఆయన తన సృష్టితో చేయగోరు సమస్తమును చేయడానికి ఆయనకు సంపూర్ణ స్వాతంత్ర్యమున్నదని అర్థం. నిరపేక్షమైన ఆయన అధికారమును లేఖనములు తరచుగా కుమ్మరివానికి వాని సారెపైనున్న మట్టి మీద గల అధికారంతో పోల్చుతుంటాయి. ఇట్టి వర్ణనను మనము యెషయా 29:16, యెషయా 45:9, యిర్మీయా 18:1-10 మరియు రోమా 9:18-24లో చూడగలము. రోమా 9:20-21లో పౌలు దేవుని అధికారమును వర్ణిస్తున్న తీరును గమనించండి:

> అవును గాని ఓ మనుష్యుడా, దేవునికి ఎదురు చెప్పుటకు నీ వెవడవు? నన్నెందు కీలాగు చేసితివని రూపింపబడినది రూపించినవానితో చెప్పునా? ఒక ముద్దలోనుండియే యొక ఘటము ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా? (రోమా 9:20-21).

సహజంగానే, అలంకారయుక్తమైన పౌలు ప్రశ్నకు ఒకడియ్యగల సమాధానములు తేటగా తెలుస్తున్నాయి. దేవుడు సకల సృష్టికి కర్తయైయున్నాడు గనుక, తాను సృష్టించు దానితో ఆయన చేయగోరునదంతయు చేయడానికి ఆయనకు స్వాతంత్ర్యమున్నది మరియు హక్కు కూడా ఉన్నది.

> లోకంలో సంభవిస్తున్న సమస్తముపై అంతిమ అధికారం దేవునిదే అని బైబిలు బోధిస్తుందని కొందరు విన్నప్పుడు, వారు కలిగియున్నారని అనుకుంటున్న దాని విషయంలో ఇదేదో ఒక బెదిరింపుగా ఉన్నదే అనే అనుభూతి వారికి కలుగుతుందని, వారు అసంతుష్టి చెందుచుందురని నేననుకుంటాను. కాని క్రైస్తవులమైన మనము, దేవుడు ఎవరైయున్నాడో అని మనమొకసారి నిజముగా ఆలోచించినప్పుడు, మనము చెప్పశక్యముకానంతగా కృతజ్ఞులమైయుండాలి. అనగా, మన జీవితములు మన కోసం తన సొంత కుమారుని సిలువకు అప్పగించిన సర్వ జ్ఞాని, సర్వశక్తిమంతుడు, సమస్త ప్రేమగల తండ్రి హస్తాల్లో ఉన్నాయని అర్థం. మనము శ్రమల నెదుర్కొను సమయాలలో, ప్రత్యేకించి మన జీవితాలలో ఏమో జరుగుతుందని మనము ఆందోళనతో అబ్బురపడునప్పుడు, ఇది చెప్పశక్యముకాని, చెప్పనశక్యమైన ఆదరణనిస్తుంది.
>
> — డా. డెన్నిస్ జాన్సన్

> సంభవించుచుండు సకల సంగతులు మనకు అర్థం కానప్పటికిని, నీవు యేసు క్రీస్తు బిడ్డవై యున్నట్లయితే, దేవుడు నీ తండ్రియైయున్నాడు మరియు ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు. ఆయన నిన్ను కాపాడుతున్నాడు, నీవు ఎటువంటి పరిస్థితుల గుండా పయనిస్తున్నావన్న దానితో నిమిత్తము లేకుండా, ఆయన నిన్ను ఒక కంట కనిపెట్టుకొనియున్నాడు. మనకు ఈ జీవితంలో ఎదురయ్యే కొన్ని పరిస్థితులు బహుగా బాధాకరమైనవై ఉంటాయి. కాని నీకు సంభవిస్తున్న

> విషయాలతో నిమిత్తము లేకుండా, సమస్తము ఆయన ఆధీనములో ఉన్నది. వాస్తవానికి – ప్రస్తుతము నీవుంటున్న పరిస్థితులలో ఈ వాస్తవాన్ని నీవు అంగీకరించగలవా? – ఆయన ఈ పరిస్థితులను నీ మేలు కొరకే ఉద్దేశించియున్నాడు, నీవు పరిశుద్ధపరచబడుటకే నియమించియున్నాడు. మన జీవితాలలో శత్రువులను దేవుడు, మనలను ప్రేమించిన వాని ద్వారా మనము అత్యధిక విజయము పొందునట్లు, మన స్నేహితులనుగా మార్చుతుంటాడు. మనము ఏదో మామూలు విజయం సాధించము; మనలను ప్రేమించిన వాని ద్వారా మనము అత్యధిక విజయము పొందుచున్నామని లేఖనము చెప్పుతుంది. కాబట్టి, మనము ఎదుర్కొంటున్న పరీక్షలను మరియు కష్టాలను దేవుడు తన హస్తగతం చేసుకొని మనము పవిత్రీకరింపబడుటకు, మనలను మరి ఎక్కువగా క్రీస్తును పోలిన వారిగా చేయడానికి వాటిని ప్రయోగిస్తుంటాడు. మనము క్రీస్తు సారూప్యముగలవారమై యుండుటకు ఆయన మన జీవితాలలో ఇటువంటి పరిస్థితులను నియమిస్తుంటాడు. హెబ్రీ. 12: ఆయన దయగల, జ్ఞానముగల మరియు మంచి తండ్రిగా మనలను దండిస్తుంటాడు. విశ్వాస సహితమైన మంచి పోరాటము తరచుగా, సరిగ్గా ఇటువంటి పరిస్థితులలో పోరాడబడుతుందని నేననుకుంటున్నాను. దేవుడు నా గూర్చి చింతిస్తున్నాడు గనుక నా జీవితంలో సంభవిస్తున్న సంగతులేవియు నాకు అర్థం కానప్పటికిని ఆయన వీటిని నా మంచి కొరకే, నా పరిశుద్ధత కోసమే, నా పవిత్రీకరణము కొరకే సంభవింపజేస్తున్నాడని మనము పలుమార్లు మనకై మనము చెప్పుకొనుచుండవలెను.
>
> — డా. టామ్ స్క్రెయినర్

## మినహాయింపైనది

తండ్రి నిరపేక్షమైన అధికారము మాత్రమేగాక, దానితో కూడా ఆయన తాను సృజించిన సకల సృష్టిపై మినహాయింపైన అధికారము సహితం కలిగియున్నాడు. సృష్టికర్తగా తండ్రికిగల అధికారము మినహాయింపైనదై యున్నది, అనగా ఏ ప్రాణికైనను నిరపేక్షమైన అధికారం లేదని అర్థం. నిరపేక్షమైన అధికారం సృష్టికర్తకు మాత్రమే చెందినదైయున్నది, మరియు దేవుడొక్కడే ఆ సృష్టికర్తయైయున్నాడు. దీనికి మించి, మనము త్రిత్వమును మితవ్యయ సంవిధానంలో దృష్టించునప్పుడు, తండ్రి త్రిత్వములోని మిగిలిన ఇద్దరు పురుషమూర్తులపై కూడా అధికారముగలవాడైయున్నాడు. ఉదాహరణకు, యోహాను 5:26-27లోగల యేసు మాటలను ఒకసారి ఆలకించండి:

> తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో ఆలాగే కుమారుడును తనంతట తానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. మరియు ఆయన మనుష్య కుమారుడు గనుక తీర్పుతీర్చుటకు తండ్రి అధికారము అనుగ్రహించెను (యోహాను 5:26-27).

లోకమును తీర్పు తీర్చుటకు ఆయనకుగల అధికారం ఆయనకు తన తండ్రి చేత అనుగ్రహింపబడిందని యేసు బోధించాడు. ఈ అధికారము చివరకు తండ్రియందు నివసించింది, గనుక ఇది ఆయన యొక్క దైవదత్తమైన ప్రత్యేక హక్కైయుండినది. కాని తన పక్షాన తీర్పు తీర్చడానికి తండ్రి కుమారుని నియమించాడు. ఇదే విధమైన ఆలోచన మనకు 1 కొరింథీ. 15:24లో అగుపిస్తుంది, విశ్వమంతటిపై యేసునకుగల ఆధిపత్యము మరియు అధికారము తండ్రి యొక్క ఆధిపత్యము మరియు అధికారము క్రింద ఉన్నదనే విషయం అచ్చట స్పష్టమవుతుంది.

ఇటువంటి విషయమే పరిశుద్ధాత్మను గూర్చి కూడా వాస్తవమైయున్నది. యోహాను 16:13, రోమా 8:11, మరియు 1 పేతురు 1:2 వంటి వాక్యభాగములు, పరిశుద్ధాత్మ కూడా తండ్రి చిత్తమునే నెరవేర్చునని బోధిస్తున్నాయి.

కుమారునికున్న అధికారము మరియు పరిశుద్ధాత్మకున్న అధికారము తండ్రి చేత అనుగ్రహింపబడిన విధంగానే, సృష్టింపబడిన వాటికి గల అధికారము సహితం అనుగ్రహింపబడినదైయున్నది. దేవదూతలు, ఇహలోక పరిపాలకులు, మరియు సగటు మనుష్యులు సహితం కొంత మేరకు అధికారముగలవారైయున్నారు. కాని ఇవ్విధమైన సకల అధికారములు దేవుని చేతనే అనుగ్రహింపబడినవైయున్నవి, గనుక తండ్రి యొక్క అధికారమే ఎల్లప్పుడు సృష్టికిగల అధికారమునకు అతీతమైనదైయుంటున్నది.

## సమగ్రమైనది

నిరపేక్షమైన మరియు మినహాయింపైన అధికారము కలిగియుండుటతో సహా, తండ్రి ఈ విశ్వమంతటిపై సమగ్రమైన అధికారముగలవాడైయున్నాడు. దేవుని అధికారము సమగ్రమైనదని మనము చెప్పినప్పుడు, అట్టి అధికారం ఆయన సృజించిన సమస్తముపై, సవివరంగా ఉంటున్నదనేది మన అర్థమైయున్నది. ఈ వాస్తవానికి సంబంధించిన ముఖ్యమైన అంతర్భావములు కనీసం రెండైనా ఉన్నాయి. మొదటిది, ప్రతి ఒక్కరు దేవుని అధికారము క్రింద ఉన్నారు. దేవునికి విధేయతతో లోబడకుండా ఉండగల కర్తవ్యముగలవారు ఎవరును లేరు లేదా సృజింపబడిన ఇతరమైనదేదియును లేదు.

తండ్రి యెడల విశ్వసనీయమైనవారైయున్న దేవదూతలు మరియు మానవులు ఆయన అధికారమును గుర్తిస్తారు మరియు ఇష్టపూర్వకంగా ఆయనకు లోబడతారు. కాని దయ్యములు మరియు అవిశ్వసనీయులైన మానవులు ఆయనకు విరోధంగా తిరుగుబాటు చేస్తూ, ఆయన ఆజ్ఞలకు లోబడుటకు నిరాకరిస్తారు. అట్లయినప్పటికిని, తండ్రి యొక్క నైతికమైన తీర్పులు సకల జనులకు వర్తిస్తాయి. మనము ఈ లోకంలో ఏ ప్రదేశంలో నివసిస్తున్నా లేక, మనమెవరమైయున్నా, మన సంస్కృతి లేదా మన మతమేదైనా వీటన్నిటితో నిమిత్తమేమియు లేకుండా, మనమందరమును దేవునికి లెక్క అప్పజెప్పవలసినవారమైయున్నాము.

రెండవది, సమస్తము దేవుని అధికారము క్రింద ఉన్నది. ఆయన అధికారము ఆయన సృజించిన ప్రతి విషయానికి సవివరంగా వర్తిస్తుంది. దేవుడు సకల సృష్టిని సృజించాడు గనుక, సృష్టిలోని ఏ కోణమైనను నైతికంగా తటస్థమైనది కాదు. ఆయనే సమస్తమును ఒక సదుద్దేశంతో సృష్టించాడు, దానికొక నైతిక గుణగుణమును నియమించాడు. అనగా, విషయం ఏదైనా, మన దృష్టిలో ఉన్నది సృష్టి యొక్క ఏ కోణమైనా, దేనితోను నిమిత్తం లేకుండా, నైతిక తటస్థం లేదని అర్థం. సృష్టిలోని సమస్తము అది



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పనిచేయవలెనని దేవుడు కోరుతున్న విధంగా పనిచేస్తుంది, కాబట్టి అది మంచిదైయుంటుంది, లేదా పనిచేయక ఆయనకు విరోధంగా తిరుగుబాటు చేస్తుంది, కాబట్టి అది చెడ్డదైయుంటుంది.

ఆధునిక ప్రపంచంలో అనేక మంది క్రైస్తవులు జీవితమును పవిత్రమైన విషయాలుగాను మరియు ప్రాపంచికమైన విషయాలుగాను విభజించడానికి ఉన్ముఖులైయున్నారు. సంఘము, ఆరాధన సౌవార్తీకరణము మరియు బైబిలు అధ్యయనము వంటి "పవిత్రమైన" విషయాలు దేవుని అధికారము క్రింద ఉన్నాయనే విషయం మనలో అనేకులకు తెలిసినదే. దేవుని ఆజ్ఞలను మరియు నీతిగల ఎంపికలను మన కుటుంబాలలో అంగీకరించి, అవి కూడా పవిత్రమైనవేయని పరిగణిస్తే, వాటిని అమలు చేయడానికి ప్రయాసపడుతుంటాము. అయితే దేవుని ఆజ్ఞలు "లౌకికమైనవి" అని పిలువబడు రాజకీయాలు, విద్య, మరియు ఉద్యోగం వంటి విషయాలకు వర్తించవని అనేక మంది క్రైస్తవులు అనుకుంటుంటారు. కాని పవిత్రమైన లోకం మరియు ప్రాపంచికమైన లోకం అని వర్తమాన కాలంలో తేడా చూపింపబడు విషయం లేఖనానుసారమైనది కాదు. దేవుడు మానవ జీవితమునకు సంబంధించిన ప్రతి కోణమును గూర్చి పలికాడనియు, మనము చేయుచుండు సకల విషయాలపై ఆయన అధికారం ఉంటుందనియు సామెతలు 3:6, ప్రసంగి 12:14 మరియు 2 తిమోతి 3:16-17 మున్నగు వాక్యభాగాలు సూచిస్తున్నాయి.

> అధికారమనేది తరచుగా కేవలం వ్యతిరేకార్థకమైన ధోరణులలో పరిగణింపబడుచున్న లోకంలో, దేవుని అధికారం క్రైస్తవులు నమ్ముతున్న ఒక గొప్ప విషయమైయున్నది ఎందుకనగా దేవుడు ఈనాడు సహితం లోకమును ఎంతో ప్రేమిస్తున్నాడు. సమస్తము ఆయన ఆధీనంలో ఉన్నది. ఆదిలోనే దేవునికి ఒక విషయం గూర్చిన అంతమేమిటో తెలియును. సకల మానవులకు తీర్పు తీర్చువాడు దేవుడే. ఇవన్నీ మనలను సంతోషపరచాలి, మనకు సంతుష్టిని కలుగజేయాలి ఎందుకనగా ఆయన ఏం చేస్తున్నాడో ఆయనకు తెలియును మరియు మన భవిష్యత్తు విషయంలో అదే మన నమ్మకము మరియు ఆత్మవిశ్వాసమైయున్నది.
>
> — డా. సైమన్ వైబర్ట్

## ముగింపు

తండ్రియైన దేవుని గూర్చిన ఈ పాఠంలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని మొదటి విశ్వాస సూత్రమును మనము బహు స్పష్టంగా తెలుసుకున్నాము. ఈ సూత్రములో దేవుడనగా ఎవరు, ఆయన ఏమైయున్నాడు, మొదలగు విషయాలను గూర్చి మనము చర్చించాము. ఆయన దేవత్వములో మొదటి పురుషమూర్తియై యున్నాడని సర్వశక్తిమంతుడైన తండ్రిని గూర్చి చెప్పుకున్నాము. పరలోక భూలోకముల సృష్టికర్తగా తండ్రి వహించిన పాత్రను మనము అన్వేషించాము.

తండ్రియైన దేవుని మూర్తిమత్వమును గ్రహించడం క్రైస్తవ దేవశాస్త్రమంతటికిని మూలాధారమైయున్నది. లేఖనాలలోని నిజమైన త్రియేక దేవుని తెలిసికొని ఆయనను ఆరాధిస్తే తప్ప మనమొక అబద్ధ దేవుని ఆరాధిస్తున్నట్టే అవుతుంది. లేఖనములు తండ్రియని పిలుచుచున్నవాని మూర్తిమత్వమును గుర్తించడం మరియు ఆయనను గౌరవించడం యథార్థమైన ఆరాధనలో కీలకమైన భాగమైయున్నది. కుమారుడు మరియు పరిశుద్ధాత్మ లోబడునది తండ్రికే – ఆయన మహిమను అధికతరం చేయడానికి వారు ప్రయాసపడువారు. కాబట్టి మనము ప్రదర్శించు విధేయత, గౌరవము మరియు మహిమకు ఆయనసే కేంద్రమైయుండవలెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.